Reg. No. 1118

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Friday, 27-8-43 No. 125

ప్రత్యేక సంధికిగాను ఇటలీ రాయబారములు

జూరిచ్, ఆగస్టు 25:—

బ్రిటనునందలి మాజీ ఇటాలియను రాయబారి కౌంటుగ్రాంధి లిస్బన్‌వచ్చెను. యుద్ధవిరామమునకును, బహుశః ప్రత్యేక సంధికిని బ్రిటిష్ రాయబారవర్గముతో ఇటలీ ప్రతినిధులు రాయబారములు జరుపుచున్నారనుటకు కౌంటుగ్రాంధిగారి రాక నిదర్శనముగా నున్నది.

ఈ రాయబారములు శీఘ్రముగా కొనసాగింపబడుచున్నవని గూఢతలపడుచున్నను. ఈ నూతన పరివర్తనవల్ల ఇటలీ - జర్మనీ సంబంధములు మరింత చెడినవి. అని స్విస్ పత్రిక 'డెటాట్' వ్రాయుచున్నది. ఈవార్తను మరల్వారు ధృవపరుపలేదు.

(పూర్వవార్త)

తుష్టిదేశములో కౌంటుగ్రాంధీ మిత్రమండలివారితో రాయబారములు జరుపునని లోనులో గట్టివమ్మక మేర్పడియున్నది. ఇటలీనుండి ఆయన పోర్చుగలు వెళ్లనిద్ధముగా ఉండెడనని గూఢ సూచింపబడినది. ఏలో ఒక ప్రత్యేకరాయబారమును నిర్వహించుటకు కౌంట్‌గ్రాంధి స్పెయిను మీదుగా లిస్బన్ వెళ్లెనని గత వారాంతమున మాడ్రిడ్‌లో ధృవపడినవార్తలు వ్యాపించియుండెను. ఫాసిస్టుచరిత్ర అఖరిఘట్టములో కౌంటుగ్రాంధి ముఖ్యపాత్రధారిగా నుండెను. ముసోలినీపతనమునకు కారణభూతులైన వారిలో ఈయన ముఖ్యుడు. గతవారము రుగురు సభ్యులతోకూడిన ఇటాలియను రాయబారవర్గ మొకటి డిప్లొమాటిక్ పాస్‌పోర్టులతో లిస్బన్ వచ్చియుండెను అని ఇటలీ నుండివచ్చినవార్తల నాధారము చేసికొని లిస్బనునందలి రాయిటర్ విలేఖరి తెలిపెను.

బర్లిన్ మీద మళ్లీ దాడి

సోమవారం దాడివల్ల అపారనష్టం

లండను, ఆగస్టు 26:—

విమానమంత్రివర్గ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

మస్కిటో బాంబర్లు నిన్నరాత్రి బర్లిన్‌లోని లక్ష్యములను బాంబుచేసెను. ఒక బాంబరు తిరిగిరాలేదు. ఇంకా కొన్ని బ్రిటిషు విమానాలు శత్రుసముద్రములలో నీటిగతులు నాశనమైనవి.

ఉత్తరజర్మనీమీద నిన్నరాత్రి శత్రువిమానాలు విహరించెనని జర్మనువార్తాసంఘం ప్రకటించెను.

బాంబుదెబ్బలవల్ల చెలరేగిన మంటలు కడునూరమున బ్రిటిషువైమానికులకు కానవచ్చెను. జర్మనులు విమానఘ్నశతఘ్నులు విశేషముగా ప్రేల్చెరని ఒకవైమానికుడు చెప్పెను.

సోమవారం దాడివల్ల అపారనష్టం

స్టాక్‌హోము, ఆగస్టు 26:—

సోమవారం దాడిఫలితముగా ప్రారంభిమైన గొప్పమంటలు బుధవారం వరకు కూడా రగులుచునే యుండెనని ఒక ప్రయాణికుడు చెప్పెను. ఫ్రీడ్రిక్‌స్ట్రాసుకు పశ్చిమమున నైరుతిభాగమునుండి గుప్పెట్టి బాటలో బాంబులు వేయబడెను. ఆ మరుసటిరోజున బర్లిను ఒక నిర్జీవమైన నగరముగా కన్పించెను. పాలపరకు అన్ని కార్యాలయాలు, అంగళ్లు, ఫ్యాక్టరీలు మూసివేశారు. ఇట్టి దారుణమైన దాడులు మరికొన్ని జరిగేయనున్న బర్లినునగర ముండదని యీ ప్రయాణికుడు అభిప్రాయము తెలిపెను.

మొదట అండమాను నికోబరులపై దండయాత్ర

బర్మా మలయాలకు బ్రిటిష్‌సేన

ఫిలిపినులు అమెరికావంతు

మౌంటుబాటను నియామకముపై బ్రిటిషుపత్రికల వ్యాఖ్యలు

వాషింగుటను, ఆగస్టు 25:—

ఆసియాఆగ్నేయభాగమునకు సర్వసేనానిగా నియమితులైన మౌంటుబాటన్‌గారు కనడానుండి అమెరికా సంయుక్తరాష్ట్రములకు వచ్చిరి. ఇచ్చటి సైనికాధికారులతో ముఖ్యవిషయములను గూర్చి సంప్రతించిరి. తమ క్రొత్తపదవిని స్వీకరించుటకై త్వరలో ఇండియాకు రాగలరు. మౌంటుబాటన్‌గారు కనడాలో క్విబెక్ సమావేశంలో పాల్గొన్న బ్రిటిషు ప్రముఖులలో ఒకరు.

వీరికి క్రొత్త ఉద్యోగము అంటగట్టుటకు క్విబెకులోనే నిర్ణయమయ్యెను. అమెరికా సంయుక్తరాష్ట్రనౌకాదళాధిపతియగు కింగుగారితోను ఆ దేశపు సైనికాధికారవర్గములో యుద్ధతంత్ర నిర్ణయ నిపుణులగు వెడెమియర్‌గారితోను టాలిమేషిగారితోను వీరు మాట్లాడుచున్నారు. సమిష్టిగా పని సాగించుచున్న బ్రిటిషు అమెరికను సైనికాధికారులను దర్శించిరి.

అమెరికను నౌకాదళం మౌంటుబాటన్‌గారి క్రిందనుండదు

అమెరికా సంయుక్తరాష్ట్రముల నౌకాదళము ప్రస్తుతము మౌంటుబాటన్‌గారి ఆధిపత్యమున నుండదని ఆదేశపు నౌకాదళ శాఖామాత్యులను నాక్సుగారు నేడు పత్రికా విలేఖరుగా సమావేశములో నెల్లడించేసిరి. పసిఫిక్‌లోను ఇండియా సముద్రమును బంగాళాఖాతము మీదుగాను కూడా, జపానువారిపై దెబ్బకొట్టుట ఎన్నాళ్లలో ఉన్నది అని అడుగగా ఆకాలము నోజు నోజుకు దగ్గరకు వచ్చుచున్నదని నాక్స్‌గారు బదులుచెప్పిరి.

యుద్ధకార్యక్రమంలో మూడు ముఖ్యాంశములు

ఇంతవరకు పసిఫిక్ సముద్రప్రాంతమున జపానువారితో యుద్ధముచేసిరి. ఇప్పుడు ఇండియా తూర్పు సముద్రమను బంగాళాఖాతము మీదుగా యుద్ధము చేతురు. బ్రిటిషు పత్రికలు వ్రాయు సంపాదకీయములలోను ఇతర వార్తలలోనుకూడ ఈసంగతి ద్యోతకమగుచున్నది. అండమాను దీవులపైనను నికోబారు దీవులపైనను మొట్టమొదట దండయాత్ర జరుగవచ్చును. యుద్ధనావల సహాయముగల నావలమీద సేనలనుపంపి రేవు పట్టణమును బర్మాముఖ్యపట్టణమును ఆక్రమించుటకు వశపరచుకొనవచ్చును.

సింహళమునుండి మలయా ఈస్ట్ ఇండీసుల పునస్వాధీనమునకు సన్నాహములు జరుగవచ్చును.

ఈవిధముగా యుద్ధపు వత్తిడి పసిఫిక్ రంగమునుండి బంగాళాసముద్రమునకు మారుటవల్ల పసిఫికురంగంలో మాక్ ఆర్థరుగారి సేనలకు కార్యభారము కొంత తగ్గును.

ఇండియా తూర్పుకోస్తానుండియు సింహళమునుండియు మిత్రసేనలు బయలుదేరగలవు.

సింగపూరుకు దగ్గరదారి

మలయా దక్షిణ అగ్రమునగల సింగపూరు నాక్రమించుటకు రాబట్టుకొనుటకు మిత్రసేనలు రంగూనులోనూ బర్మాను ఆక్రమించి మలయాలో కాలిడి దక్షిణముగా త్రోసికొని రాదలెనని భావింప నవసరము లేదు. నౌకాదళ సహాయముతో అంతకన్న దగ్గరదారిగానే దెబ్బతీయుటకు వీలున్నదని డెయిలీమెయిలు పత్రిక సంపాదకీయములో వ్రాసినది.

అమెరికనులు ఫిలిప్పైన్సుపై దండెత్తవచ్చును

డెయిలీమెయిలుపత్రికకు నౌకాదళ వ్యవహారజ్ఞుడగు ప్రత్యేకవిలేఖరి చాలాముఖ్యమగు అంశమును వెలిబరచుచున్నాడు. బర్మా మలయాలలో యుద్ధనిర్వహణ భారము బ్రిటిషు సేనలు వహించును. నైరృతి పసిఫిక్ రంగమున ఆస్ట్రేలియానుండి బయలుదేరిన అమెరికను ఆస్ట్రేలియను సేనలన్ని జపానువారి ఆక్రమణములోనున్న దీవుల కూటములను జయించి ఫిలిప్పయిన్సులో కలసికొనగలవు. ఫిలిప్పయిన్సు అమెరికనుల వశమగుకొలది, మలయాలో సింగపూరుపై జపానువారి పట్టు సడలును. సింగపూరును కైవసమొనరించుకొని బ్రిటిషుసేనలు సులభముగా ఫిలిప్పయిన్సుకు దారితీసి, అచ్చట అమెరికను సేనలను కలసికొనును. ఫిలిప్పయిన్సు జపాను సామ్రాజ్యమునకు ఆయువుపట్టువంటిది. దీనిని పోగొట్టుకొనుటతో జపాను బలహీనమగును. అచ్చటినుండి జపాను ముఖ్యపట్టణమగు టోకియోవంకకు క్రమముగా తరుముకొని పోవచ్చును.

బ్రిటిషుపత్రికల వ్యాఖ్యలు

మౌంటుబాటన్‌గారి నియామకము ఫలితంగా త్వరలో జపానుతో గొప్పయుద్ధము బయలుదేరునని బ్రిటిషుపత్రికలు వ్రాసినవి. డెయిలీమెయిలు పత్రిక సంపాదకీయము: "బర్మా మలయాల పునరాక్రమణము, చైనాకు సహాయము ఇవి మౌంటుబాటన్‌గారి ముఖ్యకార్యములుగా నుండును. ఈ కార్యసాధనకు క్రొత్తయుద్ధపద్ధతులు అవసరము. బర్మాలోదూరి అప్పుడుగాని సింగపూరును చేటుకొనుటకు వీలులేదు. ఆనుభావమును విడనాడి ధైర్యముగా క్రొత్త యుద్ధపద్ధతులను ఉపయోగించవలెను. పసిఫికులో ఆస్ట్రేలియానుండి సాగించు దండయాత్రలకు జపాను ఆక్రమితమగు ద్వీపముల వరుస సహజమను ఆటంకము మేదియులేదు. ఇండియానుండి ప్రారంభింపగల దండయాత్రలకు అటువంటి ఆటంకమేదియు లేదు.

డెయిలీమెయిలు విశేషరి వృత్తాంతము: "బంగాళాసముద్రములో యుద్ధము చెలరేగును. అండమానుదీవులనుగాని నికోబార్ దీవులనుగాని జయించి అచ్చట పీఠము పెట్టుకొన్నచో, అచ్చటినుండి జపాను ముఖ్యపట్టణమగు టోకియోకు బోవుటకు క్రమముగా దారి యేర్పడును. మిత్రమండలి కాల్బలము నౌకాదళము విమానబలము ఒక్కటిగా పనిచేయును. జపానువారి చేతిలోనున్న ద్వీపముల గుంపులలో ఒక్కొక్కటి, ముంచుటకు వీలులేని బ్రహ్మాండమైన యుద్ధనావలవలె నున్నవి. అట్టి పరిస్థితిలో జపానును ఓడించుటకు ఎంత ఉపజ్ఞ అవసరమో ఊహించవచ్చును. నావలమీదనే శాఖ విమానముల మీదను మిత్రసేనను వలసినచోటికి జేరవేయుటకు అవసరముండును."

బర్మా మలయా డచ్ ఈస్టిండీసులను జపానునుండి లాగికొనుటకొరకే మౌంటుబాటన్‌వంటి నిపుణుని నియమించిరని డెయిలీహెరాల్డుపత్రిక ఊహ.

నౌకాదళ విమానదళము సైనికదళములు కలసికట్టుగా ఒక కార్యము సాధించు

(4 వ పేజీ చూడుడు)

కొత్త రాజప్రతినిధి రాజీకి ప్రయత్నించును

క్రిప్సు సూచనలు మార్పు చేయబడును

(స్వకీయ ఢిల్లీ విలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 26:— రాబోయే క్రొత్తవైస్రాయియను నావెలు ఇండియాకు వచ్చి అధికారపదవిని స్వీకరించిన తోడనే కాంగ్రెసు వర్కింగు కమిటీతో కొంత సౌమ్యముగా వ్యవహార పరిష్కారం చేయుటకు ప్రయత్నిస్తాడని ఢిల్లీలో వదంతులు వ్యాపించియున్నవి. 1942 ఆగస్టు తీర్మానమును కాంగ్రెసువారు ఉపసంహరించుకొనుటకు కాంగ్రెసు వర్కింగు కమిటీ మెంబర్లు సంగతి సందర్భాలు బాగా ఆలోచించుకోవలెనని వావెలు కోరును. క్రిప్సు సూచించిన సహకారపద్ధతిగా జాతీయ ప్రభుత్వవర్గమును ఏర్పాటు చేయుటకు వావెలు సంకల్పించును. క్రిప్సు సూచనలు సమయమై చేయబడిన ఆక్షేపణలు విమర్శలు గమనించబడును. తదనుగుణమైన మార్పులతో ఆ సూచనలను అనుసరించుటకు ప్రయత్నం చేయబడును. ఏమైనప్పటికీ, యీ వార్తలు ఇంకా ధృవపడలేదు.

క్విబెక్కులో రూజువెల్టు చేసిన ప్రకటనలో ఒక ముఖ్యమైన మాట అన్నాడు. సేనలుమాత్రమే యుద్ధంచేస్తే మనము గెలువము. దేశంలోని ప్రజలుకూడా సామ్రగులను ఉత్పత్తిచేసి తోడ్పడితేనే జయిస్తాము అని అన్నారు.

రూజువెల్టుమాటలు చర్చిలు మాటలు కలిసి జాయింటుగా చేసిన ప్రకటనలో, యీక్రింది వాక్యం కలదు. సైనికయుద్ధతంత్రముల గూర్చి మాత్రమే గాక, అట్టి యుద్ధతంత్రములకు సంబంధించిన రాజకీయ వ్యవహార సమస్యల విషయంలో కూడా యీ క్విబెక్కు సభలో అభిప్రాయములు ఏకీభవించెను. అని ప్రకటింపబడెను. కాబట్టి భారతదేశంలోని రాజకీయపక్షములన్నియు యుద్ధకార్యములకు పూర్తిగా నిరాక్షేపముగా తోడ్పడుటకు ఒప్పుకొన్నచో తప్ప ఏ విధమైన రాజకీయ సమస్యా పరిష్కారమున్నూ జరుగనేరదు. దేశములోని జాతీయ యుద్ధరంగం సర్వవిధముల బలపరచబడవలెను.

సర్ రామస్వామి మొదలియారుగారి సూచనలు

భారతదేశములోని రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించవలసినదిగా కోరుచు వైస్రాయికి సర్ రామస్వామి మొదలియారుగారు మరొక విజ్ఞప్తిని సమర్పించిరని వదంతి నిజముకాదని యిచటి ప్రముఖులు అనుచున్నారు.

సర్ రామస్వామి మొదలియారుగారు లండనుకు వెళ్లుటకు పూర్వం నివేదించిన పరిష్కార విధానము చర్చింపబడెను. పసిఫిక్కు వ్యవహారమహాసభలో గూడా అది చర్చింపబడెను. వైస్రాయి కార్యవర్గ మంతయును భారతీయ సభ్యులతో నిండియుండవలెనని రామస్వామి మొదలియారుగారు కోరియుండిరి. ఈ పద్ధతిని సర్వ ప్రభృతులు ఒక్కసారి ఆమోదించినవారే యైనను ఇప్పుడు బాగా లేదని తిరస్కరించారు.

వైస్రాయి కవున్సిలు మెంబర్లు అధిక సంఖ్యాకులు యీ పద్ధతికి వ్యతిరేకులై యున్నారు. అట్టి ఏర్పాటువల్ల దేశంలోని ముఖ్యమైన పెద్ద రాజకీయ పక్షములకు సరింత వైషమ్యము వృద్ధియగును. మొత్తం మీద కొన్ని క్రొత్త విశేషాలు జరుగనున్నవని ఎదురు చూస్తున్నారు.

హిట్లర్ ముసోలినీ విభేదాలు

నియంతల ఆఖరు సమావేశపు వివరాలు

లండన్, ఆగస్టు 26:— ఐరోపాఖండమునందలి రాయిటర్ విలేఖరి ఈక్రింది విధముగా తెలుపుచున్నాడు:- ముసులోనీ రాజీనామాకు ఆరు రోజులు పూర్వము హిట్లరు ముసులోనీలకు వెన్నిసుకు వాయవ్యదిక్కునున్న ఫెల్ట్రురులో సమావేశము జరిగియుండెను. ఇటలీ సేనలను బలపరుచుటకు సహాయము పంపవలెనని ముసులోనీ కోరిన కోర్కెను ఆ సభలో హిట్లరు నిరాకరించెను. ముసులోనీతో హిట్లరు ఈ విధముగా చెప్పెను: 'నీ దుస్థితికి కారణము నీ వేకాని అన్యులు కారు. జర్మను రిజర్వులన్నియు ఇతరపనులకు యిదివరకే ప్రత్యేకింపబడుటచే మీరు కోరిన గొప్ప సహాయమును జరపజాలనీ చేయుట అసంభవము. (2) పదాతి దిబిజనులు, 800 విమానములను మాత్రము నేను పంపగలను. నీ యిష్టము వచ్చినట్లు నీవు చేయుచుంటివి గాని యితరుల సలహాను పాటింపక పోతివి. స్థితిగతులన్నియు ప్రతికూలముగా పరిణమించినప్పుడు నన్ను సహాయమడుగుచున్నావు."

ఇరువురు నియంతలపు జరిగిన సంభాషణమును లండనునందలి మాజీ ఇటాలియను రాయబారి కౌంటుగ్రాంధి వ్రాసికొని తన వద్దనుంచుకొనెను. తరువాత రికార్డుకుగాను ఇటలీలో దానినకలు తీసికొనిరి. కౌంటుగ్రాంధీ వ్రాసికొన్న విషయములవల్ల ఈకథ బయటబడినది.

ఇటలీకోరిన సహాయము:

యుద్ధములో విజయము కలుగవలసినచో జర్మనీ 49 టాంకు దివిజనులు, 3 వేల విమానములు పంపు టత్యవసరమని తెలుపుచు జులైలో ఇటాలియను సైన్యాధిపతులు ముసులోనీకి ఒక విజ్ఞాపనను పంపిరి. ఈ సహాయము లభింపనిచో ఇంగ్లండుతో యుద్ధవిరామ ఒడంబడికచేసికొనుటకై వెంటనే సన్నాహములు జరుగవలసియుండునని విజ్ఞాపనములో స్పష్టము చేయబడెను. విజ్ఞాపనలో సంతకముచేసిన జనరల్ విట్టోరియో అబ్రోనియోను ముసులోనీ తాత్కాలికముగా బర్తరఫు చేసెను. హిట్లరును కలిసికొనవలసినదని కౌంటుగ్రాంధి, మార్షల్ ఎమిలియో డీబోనోగారలు ముసులోనీకి సలహా నొసంగిరి. తరువాత హిట్లరు-ముసులోనీ సమావేశము జరిగెను. ఇరువురు నియంతలు రెండు గంటల సేపు మాట్లాడికి. సైనిక స్థితిగతులను ముసులోనీ వివరింపగా హిట్లరు ఆగ్రహముతో నిట్లనెను, "ఓడిపోయిన ఫ్రాంసుపైయుద్ధము ప్రకటింపవలదనియు, నేను చెప్పువరకు వేచియుండ వలసినదనియు సలహా నిచ్చియుంటిని. ఆల్జీరియా, గ్రీసులపై మీరు దండయాత్ర చేసినప్పుడు నేనిచ్చిన సలహా కు విరుద్ధముగా చేసియుంటిరి. విజయలక్ష్మితో మీరు ఎల్ అలమీను ప్రవేశించినప్పుడు వెంజనే ఈజిప్టును జయించుటకు నేను సైనికసహాయము పంపదలచితిని. కాని అలెగ్జాండ్రియాను పట్టుకొనుకీర్తి ఇటాలియను సేనలకు దక్కవలెనను ఉద్దేశ్యముతో మీరు నా సహాయమును నిరాకరించి యుంటిరి."

ముసులోనీ బర్తరఫు

ఫెల్ట్రురునుండి తిరిగివచ్చిన తరువాత ముసులోనీ ఫాసిస్టు గ్రాండ్ కౌన్సిలు సభను సమావేశపరిచెను. ఇరువురు నియంతల సంభాషణలు విషయమైతేను వ్రాసికొన్న విషయములనన్నిటిని ఈ సభలో కౌంటుగ్రాంధిగారు చదివి వినిపించిరి. సభ పదిగంటలు జరిగెను. తరువాత తన్ను చూడవలెనని ఇటలీరాజు విక్టర్ ఎమాన్యువల్ ముసులోనీకి కబురుచేసెను. సంగతులన్నియు కౌంటుగ్రాంధీ రాజుగారికి వివరించి తెలిపియుండెను. రాజుగారు రాజీనామాలేఖ నొకదానిని వ్రాసి అందులో సంతకము చేయవలసినదని కోరెను. ముసులోనీ నిరాకరించుటచే రాజుగారాయనను బర్తరఫుచేసిరి.

ఫ్రెంచిదాస్యవిమోచనసంఘం మిత్రరాజ్యముల ఆమోదం

లండను, ఆగస్టు 27:—

ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచి ప్రముఖులగు డీగాల్ జీరోగార్ల సామరస్య ఫలితంగా ఏర్పడిన ఫ్రెంచి దాస్యవిమోచన సంఘమును తాత్కాలికముగా న్యాయబద్ధమైన ఫ్రెంచి ప్రభుత్వముగా బ్రిటను కనడా రష్యా బెల్జియం అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వములు గుర్తించినవి.

బ్రిటిషుప్రభుత్వ మీ క్రిందిరీతిగా ప్రకటించెను: "ఫ్రెంచివారిని ఫ్రెంచి ప్రదేశములను శత్రువు బారినుండి విడిపించు దేశభక్తులను ఫ్రెంచివారితో సహకారము చేయుటకు మేము సంసిద్ధము. అందువల్ల ఫ్రెంచి దాస్యవిమోచన సంఘముయొక్క నిర్మాణము మాకు ఆనందము కలిగించెను. సంఘసభ్యులందరు శత్రువుతో యుద్ధము సాగించుటకు సమష్టిబాధ్యత వహింతురని మా విశ్వాసము. ఫ్రాన్సునుండి శత్రువును వెడలగొట్టిన తర్వాత అచ్చటి ప్రజలు తమ యిష్టము వచ్చిన ప్రభుత్వమును నిర్మించుకొనవచ్చును. అంతవరకు ఫ్రెంచి దాస్యవిమోచనసంఘము ప్రభుత్వాధికారములు చెలాయించుచు ఇతర మిత్రదేశములతో కలసి యుద్ధము సాగింపదలచినది. అంతవరకు ఫ్రెంచివారిని పరిపాలించుభారము తాను వహింపనూహించినది. ఈ పరోదాను గుర్తించవలెనని మమ్ము కోరినది. ఈకోరిక మాకు సమ్మతమే. ఈకోరికను మేము అంగీకరించుచున్నాము. కాని ఎప్పటికప్పుడు క్రొత్త సందర్భ ముదయించునప్పుడు, బ్రిటిషు ప్రభుత్వము ఏ రీతిగా తాను వ్యవహరించునో ఫ్రెంచి దాస్యవిమోచన సంఘముయొక్క సలహాతో అప్పటికప్పుడు నిర్ణయించుకొనవచ్చును. అట్టి అధికారము బ్రిటిషు ప్రభుత్వము అట్టిపెట్టుకొనును.

ఇంకొక సంగతికూడ గమనించవలసియున్నది. యుద్ధసమయములో యుద్ధావసరములే ముఖ్యతమము. కనుక ఫ్రెంచి ప్రదేశములపైన కూడ, ఆక్రాంతములకు నియమింపబడిన మిత్రసేనానులకు యుద్ధమునకు సంబంధించిన సర్వాధికారములుండక తప్పవు.

కొన్ని ఫ్రెంచి ప్రదేశములతో బ్రిటిషు ప్రభుత్వము 1940 జూను నుండి ఒడంబడికలు చేసికొనెను. ఫ్రెంచి దాస్యవిమోచన సంఘముయొక్క నిర్మాణమువల్ల ఒడంబడికలనవసరమైన ఫ్రెంచి ప్రదేశములలో తప్ప మిగత ఫ్రెంచి ప్రదేశముల విషయమున ఈ ఒడంబడికలు అమలులో నుండును.

ఈ మరతులకు లోబడి ఫ్రెంచి దాస్యవిమోచన సంఘమును తాత్కాలిక ఫ్రెంచి ప్రభుత్వముగా అంగీకరించుచున్నాము. సిరియాపై అధికారము దానికి ఒప్పగించుచున్నాము."

అమెరికా సం॥ రా॥ ప్రభుత్వ ప్రకటన

అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము ఇట్లు ప్రకటించెను: "ఫ్రాన్సుకుగాని ఫ్రెంచిసామ్రాజ్యమునకుగాని సత్యమైన ప్రభుత్వముగా ఫ్రెంచిదాస్య విమోచన సంఘమును మేము గుర్తించుటలేదు. యుద్ధసమయమున కొన్ని ప్రభుత్వాధికారములతో వ్యవహరించు సంస్థగా పరిగణించుచున్నాము. ఫ్రాన్సు స్వాతంత్ర్యము సంపాదించిన తర్వాత తన యిష్టమువచ్చినట్టి ప్రభుత్వమును గయమించుకొనవచ్చును."

బ్రిటిషు అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము లాంకేప్రకటన చేయలేకపోయినందుకు బ్రిటిషుపత్రికలు విచారించుచున్నవి. బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రప్రభుత్వములమధ్య కొంత భేదాభిప్రాయ మున్నందుకు విచారించుచున్నవి.

ఏది ఎట్లున్నను పెటెయిగారి విక్షిప్త ప్రభుత్వము యొక్క సక్రమత్వమును మిత్రదేశములు నిరాకరించినట్లయినది. ఇందుకు ఫ్రెంచి ప్రముఖులు సంతసము తెలిపిరి. శత్రువుపై సాగించు యుద్ధములో, ఫ్రెంచివారి తరపున వ్యవహర్తలగా తమను గుర్తించవలెనని మాత్రమే ఫ్రెంచిదాస్య విమోచనసంఘము కోరెను. ఆకోరిక సఫలమైనది.

బ్రిటిషురాయబారి నియామకం

• హెరాల్డు మాక్మిలన్‌గారు తాత్కాలిక ఫ్రెంచిప్రభుత్వమునకు బ్రిటిషురాయబారిగా నియమితులైరి. ఆ ఫ్రెంచి ప్రభుత్వము తరపున బ్రిటిషుప్రభుత్వముతో రాయబారిగా డియగాట్‌గారు నియమింపబడిరి.

హిట్లరుకొక సైనిక సలహా సంఘం

జర్మనీ రష్యా వైఖరులలో మార్పుకలిగినదా?

అంకారా, ఆగస్టు 26:—

టర్కీలోని ఇస్తాన్‌బుల్ నగరమునందలి జర్మనుప్రముఖులద్వారా నిర్ధారణ కానియీ క్రిందివార్త తెలియవచ్చినది. బర్లిను నగరంలోని జర్మనుప్రభుత్వకార్యాలయాలు అచటినుండి వేర్వేరు దూరప్రదేశాలకు మార్చివేయబడుచున్నవి. విదేశాంగ కార్యాలయము బ్రెస్లౌకు పోయెను. సైనికశాఖ కార్యాలయం ప్రేగుకు మార్చబడెను. గోరింగసేనానియున్నూ అతని సిబ్బందియున్నూ ప్రేగులోఉన్నారు. ఖజానాశాఖ ఆర్థికశాఖామంత్రి కార్యాలయం లీపిసనగరానికి మార్చబడెను.

హిట్లరు కొక సలహాసంఘంగా ఒక మిలిటరీకమిటీని ఏర్పాటు చేయవలెనని నాజీ ప్రముఖులలోని మితవాదులు కొందరు ప్రయత్నించుచున్నారు. మిలిటరీ, సివిలు డిపార్టుమెంటులన్నియు హిట్లరుయొక్క స్వతంత్రాధికారముక్రింద ఉంచబడును.

రష్యాలో మాస్కోవరకంలో స్వతంత్ర జర్మనులపక్షమున ఒక కమిటీ ఏర్పడియున్నది. ఈ కమిటీతో కొంత సంపర్కమును సన్నివేశమును కలగజేసికోవలెనని జర్మనీలోని యీ మితవాద నాజీ ప్రముఖులు ప్రయత్నించుచున్నారని తెలియుచున్నది. ఇటీవల అమెరికాలోని రష్యను రాయబారియగు లిట్వినాపు అమెరికానుంచి రష్యాకు రావలసిన ఈ తత్తరపు చేయబడెను.

ఇంగ్లాండులో రష్యను రాయబారిగా నున్న మెయిస్కీకూడా ఆపదవిని బహనాడి రావలసినదిగా ఈ తత్తరపు చేసి రప్పింపబడెను.

మెయిస్కీయున్నూ లిట్వినాపున్నూ వారి పదవులనుండి తొలగింపబడుటవల్ల రష్యా వైఖరి మారెనియు రష్యాలోని స్వతంత్ర జర్మనుకమిటీతో సంపర్క సంబంధ మేర్పడుటకు సాధ్యమగుననియు మితవాద నాజీ ప్రముఖులు తెలుపుచున్నారు.

స్టాలిన్ క్విబెక్ సభకు రాని కారణము

జపానుతో విరోధము పెట్టుకొనుటకు అయిష్టం

న్యూయార్కు, ఆగస్టు 26:—

న్యూయార్కు పత్రికయగు 'పి. ఎమ్' వాషింగ్టను విలేఖరి సర్వస్వామ్య సంకలితమగు నొకవార్త ప్రచురించుచు యిట్లుచెప్పియున్నాడు:—'రష్యా వెలుప జరుగు మిత్రమండలి సభకు రాజానందుకు కారణములు తెలుపుచు గతవార ప్రారంభమున మార్షల్ స్టాలిను ప్రెసిడెంటు రూజువెల్టుకు అత్యంత సుహృద్భావ పూరితమగు నొకలేఖ వ్రాసియుండెను. ఐనను, తాను రావలెననుటయే ప్రెసిడెంటు రూజువెల్టు ఆభీష్టమైనచో అట్టి సభకు వచ్చు నుద్దేశ్యమును స్టాలిను లేఖలో వెలిబుచ్చెను. తూర్పు రంగమున రష్యావారికి చేతిసిండ పనియుండుట చేతను, జపానువారితో విరోధము పెట్టుకొనుట యిష్టము లేకపోవుట చేతను ఈ సమయమున ఆంగ్లో-అమెరికను సభలో పాల్గొనుటకు సంశయించు చున్నట్లు స్టాలిను తెలిపెనని నాకు తెలియుచున్నది;

ప్రెసిడెంటు రూజువెల్టు స్టాలిను కిట్టి ప్రత్యుత్తర మొసంగెనో స్టాలిను గారు తెలుపలేదు.

అమెరికా రాయబారి నియామకం

అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము ఇట్లు ప్రకటించెను: "ఫ్రాన్సుకుగాని ఫ్రెంచిసామ్రాజ్యమునకుగాని సత్యమైన ప్రభుత్వముగా ఫ్రెంచిదాస్య విమోచన సంఘమును మేము గుర్తించుటలేదు. యుద్ధసమయమున కొన్ని ప్రభుత్వాధికారములతో వ్యవహరించు సంస్థగా పరిగణించుచున్నాము. ఫ్రాన్సు స్వాతంత్ర్యము సంపాదించిన తర్వాత తన యిష్టమువచ్చినట్టి ప్రభుత్వమును గయమించుకొనవచ్చును."

బ్రిటిషు అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము లాంకేప్రకటన చేయలేకపోయినందుకు బ్రిటిషుపత్రికలు విచారించుచున్నవి. బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రప్రభుత్వములమధ్య కొంత భేదాభిప్రాయ మున్నందుకు విచారించుచున్నవి.

ఏది ఎట్లున్నను పెటెయిగారి విక్షిప్త ప్రభుత్వము యొక్క సక్రమత్వమును మిత్రదేశములు నిరాకరించినట్లయినది. ఇందుకు ఫ్రెంచి ప్రముఖులు సంతసము తెలిపిరి. శత్రువుపై సాగించు యుద్ధములో, ఫ్రెంచివారి తరపున వ్యవహర్తలగా తమను గుర్తించవలెనని మాత్రమే ఫ్రెంచిదాస్య విమోచనసంఘము కోరెను. ఆకోరిక సఫలమైనది.

బ్రిటిషురాయబారి నియామకం

• హెరాల్డు మాక్మిలన్‌గారు తాత్కాలిక ఫ్రెంచిప్రభుత్వమునకు బ్రిటిషురాయబారిగా నియమితులైరి. ఆ ఫ్రెంచి ప్రభుత్వము తరపున బ్రిటిషుప్రభుత్వముతో రాయబారిగా డియగాట్‌గారు నియమింపబడిరి.

అరవింద
వస్త్రములు ధరించుటకు నాజూకైనవి
అవి భారతీయ వస్త్రములలో
ప్రఖ్యాతి చెందినవి
చీరెలు, ధోవతులు, షర్టింగులు, ట్విల్లులు,
క్రేప్సు, పాప్లిన్లు, నైన్‌సూక్సు, లాన్సు, చుల్లులు,
డోరియాలు, వాయిల్సు మొదలైనవి.
కొనేటప్పుడు ఈ మార్కు గమనించండి
అరవింద మిల్స్, మదురై

పుష్టిగల ఆహారం
అమరినా లేకున్నా,
మిమ్ము బలాఢ్యులనుగా చేసే
అమృత
సర్వదా అమరుతుంది
అమృత పుష్టినిచ్చే బలవర్ధకౌషధము
★ కేసరి కుటీరం లిమిటెడ్, మదరాసు ★

ప్రకటన

మద్రాసు కార్పొరేషను

సిటీపార్కు-లలో కొన్ని నిర్ణీత వేళలు యాలయందు కూరగాయలు, ఆహార వస్తువులు పండించుకొను హక్కు మద్రాసు కార్పొరేషన్ యింజనీరుగారిచే ది 1943 సెప్టెంబరు 2 వ తేదీ మధ్యాహ్నం 3-30 గం॥ లకు రిప్పన్ బిల్డింగ్సులో బహిరంగవేలమున అమ్మబడును. అద్దెమరతుల వివరములు, నిర్ణీతస్థలములు, యేరియా వగైరా యావత్తు భోగట్టా మద్రాసు కార్పొరేషన్ యింజనీర్ గారిమండి తెలిసికొనవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు, 26-8-1943. } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు.

గింజలు తీసిన చింతపండు

సరకు సిద్ధముగానున్నది. నాణ్యమైన వెంబర్ పెట్టి సరుకు. 84 పౌండ్ల బుట్ట మదుర ఎఫ్. ఒ. ఆర్. కు రు. 20/- కనీసం ఒక బుట్ట తీసుకోవలెను. రవాణాకు, మద్రాసు సివిల్ సప్లయి కమీషనరుగారి పర్మిట్‌తో, ఆర్డరు పంపుకొనుడు.

వి. వసుపతి,
255, వెస్టు మాడ్రీట్, మదురై.

ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు 800/-లు గణించుకొనండి. ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి, తీగగాను, రేకుగాను చేయనగును. 6 తులాల రేడియంగోల్డు ఒకజత ఫ్యాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, రెండు క్రొత్త ఉంగరాలు శాంపిలుగా పంపబడును. క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితము. 2(2-111)
NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore.

ఆంధ్ర ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్.,

డా॥ ఆనంట లక్ష్మీపతి, బి.ఎ.ఎం.బి.సి.ఎం; గారిచే స్థాపింపబడినది.

శాస్త్రీయమైన ఔషధములకు పుట్టినిల్లు మా స్వభవనప్రాశ, సిద్ధమకరధ్వజము, వసంతకుసుమాకరములను వాడిమాడుడు. మలబద్ధమునకు, మాధాన్యకాదిలేహ్యం భాలమందిది

మేనేజరు, 43 హారిస్ రోడ్డు, మద్రాసు.
ప్రస్తుతము, సర్కసు మైదానము, గవర్నరుపేట, బెజవాడ.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.
లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాక్కం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు మరియు ఆఫీసులు కలవు.

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి
యిస్యూచేయబడి చందా పొయ
బడిన మూలధనము రు. 60,00,000
చెల్లించిన మూలధనము
(30-6-43) రు. 27,57,336
రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,800
మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లనుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

కుష్ఠు, బొల్లివగైరా

మేహమచ్చలు, సెగ, సవాయిన్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

రూ 60,000 ల ఆభరణాలు
యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు అందరికి తెలియటానికి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు, ఒకజత చెవిపోగులు ఒకజత ఫ్యాన్సీగాజులు, 2 ఉంగరాలు కాటును, అగ్గిపుల్లను తీసివేసి గోపల వ్రాసుకనేవారికి, యిచ్చివేయ సిద్ధముంచుకొంటిమి. ఈ బంగారం గీటురాతిపై అసలుబంగారంవలె వుంటే, అసలు బంగారముతో కలగ్తుంది. బొమ్మలుగల క్యాటలాగు, పూర్తివివరాలు ఉచితం. 1 (2-79)
MINERVA GOLD CORPORATION.
PUTLIGHAR, AMRITSAR.

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ బ॥ త్రయో॥ 1943 సం॥ ఆగస్టు 28 శనివారం

శ॥ త్ర రా 9-13 పుష్య రా 8-42 వర్జ్యం లేదు.

బ॥ చతుర్దశి ఆగస్టు 29 ఆదివారం

ఆ॥ చతు రా 11-17 ఆశ్రే రా 11-20 వర్జ్యం ఉ 10-54 ల 12-40 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ శ్రావణ బ॥ ద్వాదశి శుక్రవారము

ఫ్రాంకో షరతులు

మహాసంగ్రామము ఆరంభమైనదాదిగ, స్పెయిను ప్రభుత్వము, ఉభయపక్షముల యుద్ధవ్యూహములలోను పలు సమయములలో ప్రాముఖ్యతకు వచ్చెను. మూడు వత్సరముల క్రిందట ఫ్రాన్సు పతనానంతరము, స్పెయిను గూడ బహిరంగముగ అక్షరాజ్యముల పేరు నదియు జిబ్రాల్టరు రేవును తిరిగి స్వాధీనపర్చుకొనుటకు ప్రయత్నించునదియు బలమగు వదంతులు వ్యాపించెను. కాని బ్రిటిషు రాజతంత్రమును, అమెరికా మండలింపులును, ఫ్రాంకో సేనాని నట్టి సాహసకృత్యమునుండి నిరోధించెను. అయినను ఫ్రాంకో సేనాని, అక్షరాజ్యములపై తన అభిమానమును గాని, వాని విజయమునకు తన ఉత్సుకతను గాని ఎపుడును మరుగుపరచియుండలేదు. దానికి నిదర్శనముగ ఫ్రాంకోసేనాని రహస్యరంగమునకు స్పెయిను సైనిక పటాలములు గూడ కొన్నిటిని పంపియుండెను. కాని ఆఫ్రికా, సిసిలీ రంగములయందు మిత్రసేనల విజయముతోడను, ఇటలీయందు ముసోలిని పతనముతోడను, అక్షరాజ్యములకు విజయాశ లంతరించినవి. నేడు కాకున్న రేపైనను మిత్రమండలి విజయము నిశ్చయమని స్పష్టమైనది. దీనితో నిపుడు బ్రిటను అమెరికాలకు స్పెయిను వైఖరిని చక్కబరచుటకుగూడ సావకాశమును అవసరమును గూడ ఏర్పడినది.

ఆంగ్లో - అమెరికను సేనలు ఫ్రాన్సు ఉత్తరతీరములందుగాని దక్షిణభాగమునగాని దిగి పోరాటము జయప్రదముగ సాగించుకొనవలెననియెడల, స్పెయిను నుండి ప్రక్కవాటుగా నెట్టి ప్రమాదమును సంభవింపకుండ జూచుకొనుటవసరము. స్పెయిను అక్షరాజ్యములపై నభిమానమును పూర్తిగ వదలి మిత్రరాజ్యములకు బహిరంగముగ సానుభూతిని చెల్లించువరకును బ్రిటను అమెరికాలకి విషయమై సందియములు ఘోరజాలవు. అంతియగాక, స్పెయిను బహిరంగముగ మిత్రవర్గముపై అభిమానమును ప్రకటించనయెడల, హిట్లరును కిపుడనుచరవర్గముగ నున్న ఐరోపాయందలి ఇతర చిన్నరాష్ట్రములకు గూడ దిగులు హెచ్చి, క్రమముగ జర్మనీ నుండి విడివడి మిత్రవర్గము నాశ్రయించుటకు ప్రయత్నించును. అదుచే నయమునను భయమునను గూడ, స్పెయినును అక్షరాజ్యములనుండి వేరు చేసి అదుపునందుంచుట ఇపుడు అవసరమైనది. స్పెయినునందు, బ్రిటిషు రాయబారియగు సర్ సామ్యుయల్ హోరు ఫ్రాంకోసేనానితో గతవారాంతమున సాగించిన సంప్రదింపుల లక్ష్యము ఇదియే యనుటకు సందియము లేదు. దీనికితోడు మిత్రరాజ్యములు జిబ్రాల్టరు రేవునందు అదనపు సేన దింపి బలపరచుచున్నవి. ఇది జిబ్రాల్టరు రక్షణకును అవసరమగునో, వ్యవచర్యలకు గూడ ఉపయోగించును. దీని యర్థము, స్పెయిను నాయకులకు బెలియక పోదు.

అయినను, ఫ్రాంకో సేనాని ఈ యవకాశము నుపయోగించుకొని, మిత్రరాజ్యములనుండి మరికొన్ని సదుపాయముల సంపాదించి, తన యధికారమును బలపరచుకొనుటకు యత్నించుచున్నటు లున్నది. రహస్యముండి స్పెయిను పటాలముల నుపసంహరించుకొనుటకును, అక్షరాజ్యములతో మైత్రిని సడలించుకొనుటకును ప్రతిఫలముగ, బ్రిటను అమెరికాలు స్పెయినుకు ఆయుధ పరికరముల సప్లయి చేయవలెనని ఫ్రాంకో సేనాని కొన్ని షరతులను విధించినటుల తెలియుచున్నది. ఫ్రాంకో సేనాని హిట్లరు, ముసులోనీల సైనికసహాయముతో రాజ్యమునకు వచ్చెను. స్పెయినునందతని ప్రత్యక్షులగు ప్రజాప్రభుత్వవాదులు, ఇంకను చురుకుగనే యున్నారు. మరోపాలో నాజీ, ఫాసిస్టు పక్షములు శిథిలమై పోయినదురుక్షణమున స్పెయినునందు ఫ్రాంకో ప్రాబల్యము గూడ పడిపోవును. ఆ విషయమును గుర్తించియే, బహుశా సైనికబలముచేత పదవిని బలపరచుకొనుటకు ఫ్రాంకో మిత్రమండలినుండి ఆయుధముల గోరి యుండవలెను. ఇంగ్లండు అమెరికాల నైతిక మగు ఆమోదము లభించునో తన పదవి యంతవరకు సురక్షిత మగునను ఆశకూడ అతని కుండకపోదు. కాని అమెరికాయును ఇంగ్లండును గూడ ఆయుధముల సప్లయిలను నిరాకరించినటుల వార్తలు దెలుపుచున్నవి. ఇట్టి స్థితిలో నిక ఫ్రాంకోసేనాని ఏమి చేయును? కండ్లు మూసుకొని అక్షరాజ్యముల వైపే నిలచునా, లేక తన క్షేమమును తన దేశపు క్షేమమును గమనించి అక్షరాజ్యములతో స్నేహము మానునా, తన మూడు వత్సరముల లోపల స్పెయిను యుద్ధజ్వాలలకు గురికాకుండ తప్పించుకొని వచ్చుటలో ఫ్రాంకోసేనాని గన్నరచిన దూరదృష్టిని గమనించినయెడల, ఆతని వర్ణయ మెటు లుండునదియు సంశయింప నక్కరలేదు.

రిజర్వుబ్యాంకు బంగారం అమ్మడం లేదు

ప్రభుత్వం కొన్ని కట్టుదిట్టాలు అవసరమైనతోడనే చేస్తారు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, ఆగస్టు 26:—

ఇక్కడ చేయబడిన భోగట్టాలవల్ల తెలిసిన దేమనగా, రిజర్వుబ్యాంకు తాలూకు బంగారమును రిజర్వుబ్యాంకు ఏమిన్నీ అమ్ముటలేదు. ఇటీవల స్టాకు (ఎక్సుఛేంజి) వ్యాపారములో కలిగిన ధరల వడిదుడుకు మార్పులను ఇండియా గవర్నమెంటు గమనించకుండా లేదు. గవర్నమెంటువారు ఈ వ్యాపార ప్రపంచంలోని మార్పులను గమనిస్తూనే ఉన్నారు. అవసరమైనప్పుడు గవర్నమెంటువారు అందుకు కావలసిన కట్టుదిట్టములను అమలుపరచెదరు.

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ గారు

విడుదలై గుంటూరు చేరారు

గుంటూరు, ఆగస్టు 26:—

శ్రీయుత ఉన్నవ లక్ష్మీనారాయణ, కాంగ్రెసునాయకులు, గత వారము రాయపెల్లూరు జైలునుండి విడుదలకాబడ్డారు. వారు గుంటూరుకు విచ్చేశారు. వారి ఆరోగ్యము సరిగాలేదు.

డానెట్టు, ప్రాంతమున రష్యనుల విజృంభణ

జర్మనుల స్టాలినోసంరక్షణ ప్రయత్నం

లండన్, ఆగస్టు 27:—

మిలూస్ రంగంలో శత్రువుల ప్రతిఘటన ఉధృతంగా ఉందని సేటి జర్మను ప్రకటన చెబుతోంది.

ఖార్కోవ్ రంగాన పోరాటం

రాయిటర్సు విలేఖరి ఇల్లా ప్రాస్తున్నాడు:—

నీపర్ నదికి తూర్పు ఒడ్డుననున్న జర్మను సేనలకు దక్షిణరంగానవున్న రష్యను సేనలు ముప్పుతెచ్చునట్లున్నవి. ఖార్కోవ్ కు వాయవ్యాన 70 మైళ్ళదూరాన నున్న జెంకోవ్ అనే ప్రధాన రైల్వే జంక్షను రష్యనులవశమైంది. అందువల్ల యుక్రెయిన్ లోకి ఇంకా పశ్చిమంగా పోయి రష్యను సేనలు కీవ్-పోల్టావ రైల్వే లైను ముఖంగా పోతూన్నవి. డానెట్టు రంగంలో జర్మన్లు నిష్ప్రయోజకతతో పోరుతూ ఓడిపోతున్నారు. స్టాలినో ప్రాంతాన్ని జర్మనులు గట్టిగా రక్షించుకుంటున్నారు. ఇటు స్టాలినో పైపునా అటు డానెట్టు పైపునా రష్యనులు విజృంభిస్తారు. జర్మనులు మందుగనులు వేస్తూ తిరుగుదాడులు సాగిస్తున్నారు. ఖార్కోవ్‌కు వాయవ్యంగా గొప్పటాంకు పోరాటం జరుగుతోంది. జర్మనులు 40 టాంకులను పంపిరిగాని ప్రయోజనం లేకపోయింది. మంటమధ్యా సుగలమధ్యా ఫిరంగుల ప్రేలుళ్లను లక్ష్యం చెయ్యక రష్యను సేనలు పశ్చిమముఖంగా పోయినవి. ఇజంకు దక్షిణాన డానెట్సు రంగాన వొరోషిలావు గ్రాడుకు వైరృతి దిశనూ తీవ్రపోరాటం సాగుతోంది. జర్మనులు ఎంతపట్టుగా ఉన్న ప్రయోజనం ఉండటంలేదు.

సోవియట్ ప్రకటన

మాస్కో, ఆగస్టు 26:—

"మనసేనలు ఖార్కోవ్‌కు పశ్చిమంగా పోయి కొన్నిచోట్ల రెండు మైదుల మూడు మైళ్లవరకూ ముందుకుపోయారు చాలాజనావాసాలను ఆక్రమించారు. డానెట్సురంగంలో వొరోషిలావ్ గ్రాడ్‌కు వైరృతిగ ఉత్తమస్థానాలకై మనసేనలు పోరెను. ఈ ప్రాంతంలో మిగతాచోట్ల గట్టీ బరుగున్నది. ఆగస్టు 25 వ తేదీన అన్నిరంగాల్లోనూ 92 శత్రుటాంకులు పాడుచేసితిమి 86 శత్రువిమానాలను కొట్టితిమి.

ఖార్కోవుకు పశ్చిమంగా జరిగిన పోరాటంలో రెండు శత్రుకాల్బలములు 17 ఫిరంగులు రష్యనుల కగపడియైనవి. 800 పైగా జర్మనులు చచ్చిరి. ఖార్కోవులో దక్షిణంగా 600 శత్రుసైనికులు మడసిరి. డాంబాస్ ఇజంప్రాంతాల శత్రువులు తిరుగుదాడి ప్రారంభించి జబ్బతినిరి.

అరబ్బీ రాజ్యాల సమాఖ్య

ఈజిప్టు ప్రధాన మంత్రి ప్రయత్నము

కెయిరో, ఆగస్టు 26:—

ఈజిప్టు ప్రధానమంత్రియగు నహాస్ పాషాగారు నేడు గురువారము రాత్రి యిట్లు వల్లడించిరి.

అరబ్బీరాజ్యాల సమాఖ్య నొకదానిని ఏర్పాటుచేయుటకై సమాలోచనలు జరుపుటకు తమ ప్రతినిధిని యీబిఫుల్లోని కెయిరో నగరానికి పంపవలసినదిగా అరాబియా రాజైన ఇబిన్ సాదుగారికి ఆహ్వానము పంపబడెను. అరబ్బీలోకంలో ఇబిను సాదుగారు చాలా పేరెన్నికగన్న ప్రముఖులు. మహమ్మదీయులకానికి పవిత్రక్షేత్రమైన మక్కానగరం వారి ఏలుబడిక్రింద ఉన్నది ఆ పవిత్రక్షేత్రానికి వారు సంరక్షకులై యున్నారు. ఇబిను సాదుగారు తమ రాయబారిని యీ సంప్రతింపుసభకు పంపలేదు. ఇబిను సాదుగారు యీ అరబ్బీ రాజ్యాల సమాఖ్య విషయములో తమ అభిప్రాయములను వివరిస్తూ ఒకలేఖను వ్రాసిరి. అన్నివిషయములన్నూ ఆ లేఖలోనే తాము నివేదించితిమనియు, ప్రత్యేకంగా యీ సమాలోచనలకు తమ ప్రతినిధిని పంపవలసిన అగత్యం లేదనుకున్నించుటలేదనియు ఇబిను సాదుగారు తెలియజేసిరి.

దక్షిణ అరాబియాలోని యెమేను ప్రభువైన ఇమాం జాజాగారికికూడా ఆహ్వానం పంపబడెను. కాని వారివద్దనుండి ఇంకా జవాబు రాలేదు.

ట్రాన్సుజార్డానియా ప్రభువైన ఎమీరు అబ్దుల్లాగారికి ఆహ్వానం పంపబడెను. వారు తమ ప్రధానమంత్రియగు ట్యూఫిక్కు బాలహుదాగారిని పంపుచున్నారు. రేపు కెయిరో నగరానికి వారు విచ్చేయుదురు.

ఇరాకు ప్రధానమంత్రియగు నూరీ ఇస్సయ్యదుగారు ఇటీవలనే కెయిరోకు వచ్చి అరాబియారాజ్యాల సమాఖ్యవిషయమై సూట్లాడి వెళ్లిరి.

నేను యీ అరాబియారాజ్యసమాఖ్య నేర్పరచు విషయములో చాలా శ్రద్ధాసక్తులను వహించియున్నాను. వీలైనంత త్వరలో యీ సమాలోచనలను పూర్తిచేసెదను.

లంచగొండితనం నివారణకు ఆర్డినెన్సు

సంస్థానాల్లో చేరుకాపిటలు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 25:—

లంచగొండితనాన్ని నిర్మూలించ గట్టిగా భారతప్రభుత్వం తలచుకున్నారని తెలుస్తోంది. ఒక ఆర్డినెన్సుద్వారా ఇల్లాంటి కేసుల విచారించేందుకు స్పెషల్ పోలీసు సూపరింటెండెంటు చాలా వారిని విచారించటానికి స్పెషల్ కోర్టులు గూడా నిర్మించటానికి ఇంకో ఆర్డినెన్సు గూడా జారీచేస్తారనుకుంటున్నారు ముఖ్యంగా రైల్వేటు, భారతప్రభుత్వ సప్లయి డిపార్టుమెంటుల సందర్భంలో కోర్టు విచారణ చేస్తారు.

చేరకాపిటల్ - సంస్థానాలు

పెట్టుబడి ధనములను, కొన్ని ఫ్యాక్టరీలను, ఇండస్ట్రియల్ ప్లాంటును బ్రిటిషు ఇండియానుంచి భారత సంస్థానాలకు మార్చేవారి విషయం ప్రభుత్వం వారు యోచిస్తున్నారు. ముఖ్యంగా సర్ జెరిమియా స్మిత్ గారి విషయం శ్రద్ధవహించారు. ఇంతవరకూ ఈ విషయమై నియమితమైన ఎన్క్వైరీ అవలంబించిన పద్ధతి అసంతృప్తికరంగా ఉంది. భారత సంస్థానాల్లోని చేరకాపిటలు బ్రిటిషు ఇండియాలో అమ్మ చేయరాదన్నారు. కేంద్రప్రభుత్వం అంగీకరించని ఏకంపెనీలో గాని ఏ బ్రిటిషువారుగాని చేరకాపిటల్ కొనరాదు. బ్రిటిషు ఇండియాలోని కేంద్రప్రభుత్వ అనుమతిలేంది సంస్థానంలోకి నూర్పుకుండా ఉత్తర్వులు రాగలవు బ్రిటిష్ ఇండియా సంస్థానాలలోని ఉత్పత్తి ఖర్చు సమం చెయ్యటానికిగాని అధికచలామణి తగ్గించటానికిగాని సంస్థానాలు అవలంబించే వైఖరి తృప్తికరంగా లేదు.

యుద్ధశాఖల ఉద్యోగుల తరిఫీదు

న్యూఢిల్లీ, ఆగస్టు 27:—

నావికోద్యోగులకు తర్ఫీదు నివ్వటానికి ఒకకేంద్రాన్ని భారతప్రభుత్వంవారు ప్రారంభించారు. తర్ఫీదు పొందేవారు ఆధమంగా ఎస్. ఎస్. ఎల్. సి. అన్నా పరీక్ష నిచ్చి ఉండాలి. ఇంటర్మీడియేట్ పైన్సు విద్యార్థులైతే ఉత్తమం. తర్ఫీదుకాలంలో రూ. 70/- స్టయిపెండు ఇస్తారు. ఇంతవరకు 83 మంది ఈ సెంటరులో చేరారు.

గుమాస్తాలు

యుద్ధంవల్ల భారతప్రభుత్వం హెచ్చిన ఉద్యోగాలవల్ల చాలా భాగం పంజాబుకు లాభించింది. ట్రయినింగ్ సెంటర్లలో గుమాస్తా ఉద్యోగాల తర్ఫీదుకు ట్రెయినింగ్ సెంటర్లు ప్రారంభించబడినయ్, ఒక్కతేదవకు 720 చొప్పున సాధారణ కుర్రవాళ్లందిని తయారుచెయ్యగలరు.

యుద్ధానంతర స్కీములు

హెల్తు నిరుద్యోగ నివారణ, నగరనిర్మాణ విద్యాప్రచారశాఖలకు చెందిన సోషల్ శిక్షణల వ్యవహారాలను చూచేందుకు భారతప్రభుత్వం అధికార ఉపసంఘాన్ని నియమిస్తారు. యుద్ధానంతర కార్యక్రమానికి ఉపసంఘంవారు కొంతవరకు కృషిచేస్తూ ఉంటారన్నమాట.

సివిల్ స్కీముక్రింద శిక్షణ

యుద్ధకార్యాల్లోని మగ్నమై యున్న పెద్దపెట్టు సంస్థలలో పనిచేసేవారిని సివిల్ స్కీము క్రింద తర్ఫీదు నివ్వటానికి సదరు సంస్థ సిఫారసుచేసిన వ్యక్తిని తీసుకుంటారు. అయితే ఆ సంస్థవారు ప్రభుత్వంవారు నిర్ణయించిన జీతాన్ని ఇవ్వాలి. ఇంతవరకు 409 మందిని బ్రిటనుకు పంపారు. అందు 228 మంది తిరిగి వచ్చారు. 212 మంది ఉద్యోగాల్లో ఉన్నారు. ఇతరులకు ఉద్యోగాలిస్తామన్నారు. వీరికి మార్కెటులో 225% విలువ హెచ్చింది. శిక్షణ కాలం 6 మాసాలనుంచి 8 మాసాలకు హెచ్చించారు

కలకత్తా ముద్రాధిపతులు

కలకత్తా, ఆగస్టు 26:—

నిన్నను 43 మందిని కౌంటెలు ఆసుపత్రిలోను మున్సురిని జైళ్లలోని యెమర్జెన్సీ ఆసుపత్రిలోను చేర్చారు. కౌంటెలు ఆసుపత్రిలో చేర్చిన 43 మందిలోను 18 మంది స్త్రీలున్ను 8 మంది బిడ్డలున్ను 17 మంది పురుషులున్ను వున్నారు. యెమర్జెన్సీ ఆసుపత్రిలో చేర్చిన ముగ్గురిలోను యిద్దరుస్త్రీలు ఒక పురుషుడు వున్నారు. కౌంటెలు ఆసుపత్రిలో వున్న క్షుధార్తులలో 7 మంది పురుషులున్ను 8 మంది స్త్రీలున్ను 2 మంది బిడ్డలున్ను ఎమర్జెన్సీ ఆసుపత్రిలో వున్నవారిలో 6 మందినీ మొత్తం 18 మంది చనిపోయారు. కౌంటెలు ఆసుపత్రిలో వున్నవారిలో 14 మందినిన్ని యెమర్జెన్సీ ఆసుపత్రిలో వున్నవారిలో 18 మందినిన్ని యిళ్లకు పంపేశారు. కౌంటెలు ఆసుపత్రిలో వున్నవారిలో 50 మందిని యెమర్జెన్సీ ఆసుపత్రికి పంపేందుకు యేర్పాటులు జరుగుతున్నాయి. అని బెంగాలు ప్రచారణశాఖాధికారి ప్రకటించాడు.

కవిత - భావగీతాలు

శ్రీ కవికొండల వెంకట్రావు ఉపన్యాసం

మదరాసు, ఆగస్టు 27:—

విజ్ఞానసమితి యాజమాన్యమున నిన్న సాయంత్రం బహిరంగసభలో కుమారి దేవమూర్తి ఊర్మిళాదేవిగారు భావగీతికలు మనోహరముగా పాడి వినిపించారు. ఈ సభకు శ్రీ కవికొండల వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు. తరువాత శ్రీరంగం నారాయణబాబు, శ్రీ దేశిరాజు కృష్ణశర్మగార్లు మరి శ్రీ వెంకట్రావుగారును తాము రచించిన భావగీతాలను చదివిరి.

శ్రీ వెంకట్రావుగారు ఉపన్యసిస్తూ యిట్లు నుడివిరి.

చాలభాగం ఈ పదకు తెలుగులోకంలో భావము రసము ఈ శబ్దములు చర్చింపబడి, భావంలేని కవిత్వం వుంటుందా, రసములేని రచన వుంటుందా, భావగీతిక రసఖండిక ఈలా సేర్లు వేరు వేరుగా పెట్టడం యెందుకు అని అనేకమందికి ఇప్పటికీ సందేహం కొలపుతూనే వున్నాయి.

రసమునకు భావమునకు అభేదస్వరూపమెఱింగిన అద్వైతులకు ఏ పేరు చెప్పినా తగువుండదు కాని, ద్వైతమతస్థులైనగు రెండింటికీ సూక్ష్మతిసూక్ష్మంగా కొంత కొంత భేదం కల్పించి పాఠకసామాన్యం వారివారి ఫక్కీలను గ్రంథాలను విమర్శించి నిశ్చయిస్తూ వున్నారు.

చెరుకుక్షీరము గానుసలో పెట్టి త్రిప్పి రసము ఈశలకు తీసి యితరులకు అందియ్యగలడు ఒకానొక రయితు. ఒకానొక రయితు చెరుకక్షీర మనకు అందిచ్చి మీరు మీకు క్కికాలదని సాధించి రసము మీ అంతట మీరే తీసికొని అందలితీపిని ఆస్వాదించుకుంటాడు. ఆలాంటివిచక్షత కొంతవరకు రచనల విషయమై కావిస్తే కొన్ని గ్రంథాలు పురాతనపుకట్టుబాట్లల్లో వ్రాయబడి ఆలాచేతికందిచ్చినట్టు గోచరమౌతూ వుంటాయి. కొన్ని ఏ వృత్తంక్రిందకూ ఏ పోకడక్రిందకూ రాకుండా కొంత సొంతి అనుధరణమీద బోధపడుతూవుంటాయి. అలేడాను పురస్కరించుకుని కొన్ని గీతికలను భావగీతికలుగా కేటాయిస్తున్నారు అనా నవ్యక్రమము.

అని కవియొక్క మానసిక తత్వాన్ని హృదయస్పందనాన్ని పురస్కరించుకుని ఏదో ఆతురరూపందాల్చి మనల్ని ఉల్లాసపరుగిస్తాయి. వానిలోని భావతీవ్రత భావోద్రిక్తత మనల్ని కనికట్టు కట్టివేస్తుంది ఏమే రచనలు. ఎంతవరకు ఈ సిద్ధాంతి పద్యపాఠకులను రంజింపజేస్తున్నాయి- అనేది శేషమీమాంస.

శ్రీ కే. శ్రీ రామమూర్తిగారు వందనము అర్పించుటతో సభ ముగిసెను.

న్యూజిలాండు పార్లమెంటు రద్దు

ప్రధాని ప్రకటన

విల్లింగ్టన్, ఆగస్టు 26:—

న్యూజిలాండు పార్లమెంటు ఎన్నికలు జరిగి 5 ఏండ్లు దాటటంచేత వచ్చే మంగళవారం రద్దుచేయబడుతుందని ప్రధాని పీటర్ ఫ్రేజర్ ప్రకటించారు. మళ్లీ ఎన్నికలు సెప్టెంబరులో జరుగును. ప్రస్తుత ప్రభుత్వం శాంతి నెలకొనిన దినాలలో వ్యవహరించుటానికి ఏర్పరచినది. అయినా ఇంతవరకూ యుద్ధారంభంనుంచీ తన పదవిని నిర్వహ్యి మెనర్పలేదు. న్యూజిలాండు పార్లమెంటు పదేళ్ల ఈ మధ్య యింతసేపు సమావేశం జరిపియుండలేదు.

మహాత్మానేరానికి ఉరిశిక్ష

మదరాసు, ఆగస్టు 27:—

12-6-42 తేదీన పెరుమాళ్ అనే రాయపురం చాకలి కత్తితో ఇద్దరిని పొడిచి పోలీసులకు వశమైపోయాడు. క్రిమినల్ సెషన్సులో ముద్దాయి నేరస్థుడని జ్యూరీవారు నిన్న ఏకగ్రీవం గావించిన నిర్ణయంతో న్యాయాధీశులు ఏకీభవిస్తూ ముద్దాయికి ఉరిశిక్ష చెప్పారు.

క్షేమనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

నేడు అందిన మొత్తములు

మద్రాసు, ఆగస్టు 27:—

గుంటూరుజిల్లా మాచర్లగ్రామం రు అ. పై. లో వసూళ్లు	23-2-0
టి. నాగేశ్వరరావుగారు బెజవాడ	10-0-0
పదిరూపాయలకు తగ్గిన ఇతర మొత్తాలు	18-5-0
లోగడ వసూలైన మొత్తం రు.	6,380-11-8
మొత్తం రు.	6,432-2-8

యం. సి. సి. హాకీపందెములు

మదరాసు, ఆగస్టు 27:—

యం. సి. సి. హాకీపందెములలో నిన్న సాయంత్రం మెడికలు కాలేజి ఏ. ఆర్. పి. జట్లుకు తిరిగి జరిగినపోటీ మరొకమారు సమమయ్యెను. ఉభయపక్షాలు చెరో ఒక గోలు చేసెను.

రెండో ఆటలో క్లోడింగ్ ఇన్ స్పెక్షను డిపోజట్టు విజ్లపురం ఇంజనీరింగు క్లబ్బు జట్టును 6-1 గోలులతో ఓడించెను.

ఆంధ్రవిజ్ఞాన సమితి

పై సమితివారి చిత్రకళా వారోత్సవ సందర్భమున సమితికార్యకర్తలను. మదరాసులోని తెనుగుచిత్రకారులకు 28 తేదీ శనివారం సాయంకాలం 6-30 గం. సమితిభవనమున అల్పాహార మొసంగుదురు. శ్రీమతి కె. కమలాదేవి గానము 7-15 గం. శ్రీ శ్రీ పుయ్యూరు జమీందారులు శ్రీ రాజా వెంకబాద్రి అప్పారావు బహద్దరువారు అధ్యక్షత వహింతురు.

కళాశాల విద్యార్థులకు వక్తృత్వపుపోటీ

కళాశాల విద్యార్థులకు ప్రతి సంవత్సరం చెన్నపురి ఆంధ్రమహాసభవారు జరుపుపోటీ ఈనెల 26 తేదీ సాయంకాలం 3-30 గం. కు భారతీభవనం విక్టోరియా పబ్లికు హాలులో జరుగును.

హిమ్లరు కార్యక్రమం

కఠినచర్యలు గైకొనును

లండను, ఆగస్టు 26:—

యుద్ధనిర్వహణ కార్యమున జర్మనీలో మెజారిటీగాని అక్షర్ధపరిహించినా సరే లేదా మరేవిధంగా ప్రతికూలముగా ప్రవర్తించినా సరే హిమ్లరు తను కఠినచర్యలు గైకొనగలవని జర్మను ఓబర్సీస్ వర్తాసంఘము ప్రకటించెను.

నేటి కౌన్సిలు

ఢిల్లీ, ఆగస్టు 27:—

స్టేటుకౌన్సిలులో నేడు ఢిల్లీ విశ్వవిద్యాలయం చట్టము (అసెంబ్లీలో ఆమోదింపబడినది) చర్చకు వచ్చెను.

బ్రిటిషు ప్రభుత్వంవారివద్ద బంగారం కొనజాలక, బ్రిటిషు ప్రభుత్వంవారే భారతీయులకు బంగారం అమ్మేటట్లు ఇండియా ప్రభుత్వంవారు అవకాశాలు మిచ్చుట గూర్చి లక్ష్మీనర్సిమెంటు ప్రతిపాదన పార్లమెంటులోనే ఇమాంగారు ప్రతిపాదించ దలచగా, అధ్యక్షుడది క్రమవిరుద్ధమని తోచెను. ఇండియా ప్రభుత్వమువారికి పోటలసినలాభం బ్రిటిషుప్రభుత్వంవారికి పోతున్నదని ఇమాంగారనిరి. ఏదో ఒకవిషయమే అక్షర్ధమెంటు ప్రతిపాదనలో చర్చించాలిగాని రెండువిషయాలుతూ పెడు గనక అంగీకరింపలేనని అధ్యక్షుడు కరాణ తెలిపెను. బ్రిటిషుప్రభుత్వంవద్ద కొనజాలకపోవడం, వారినే అమ్ముకొనుటకు అవకాశవ్యవహం రెండువిషయాలుగనా రెంచిరి.

జ్యోతిషాచార్య

ప్రొఫెసర్ యం. వి. మూర్తిరాజుగారు

నెవ్వెంబరునెలలో రాయలసీమ పర్యటనము నల్పుదురు. కడపజిల్లాలో ప్రారంభం. ప్రోగ్రాం త్వరలో వెలువడును.

MANUFACTURERS, STOCKISTS, DEALERS, Etc

In Chemicals, Dyes, Perfumery, & Essential oils, Manures, Sulphur, Medicines, etc., etc. should write their enquiries for sales and purchases to:—

R. S. KOTHARY & CO.,
7, Karbala Mohammad Street,
CALCUTTA.
Post Box No. 630. :: Tele: 'OVERMATCH'

దీర్ఘరోగ బాధితులకు దివ్యమైనఅవకాశం

ఉత్తమమైన ఔషధనలహా ఉచితము

సాహిత్యశాస్త్రాధ్యాయి కవిరాజ శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణుడగాను, బెంగాలులో సుప్రసిద్ధ గవర్నమెంటు రిజిస్టర్డ్ ఆయుర్వేద వైద్యులు (రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) వీరు తి 20-8-43 లగాయతు 5-9-43 వరకు నిజాంరాష్ట్రములో హైదరాబాదులో నుండి ప్రతిరోజు ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటలవరకు, సాయంత్రం 4-30 నుంచి 7 గంటలవరకు కింద్సువే నెం. 8408 మెసర్స్ శారదాస్టోర్స్ ఆఫీసునందు రోగుల కందరికి ఉచితంగా ఔషధ సలహా సంప్రదింతురు.

మీ వ్యాధి యెంత దీర్ఘకాలముదైనా, ముదిరిపోయినదైనా, ఫలవత్తరమైనదా లేదు. ఈ వైద్యుని సలహా తీసికొని సాధన ఔషధాలయవారి శ్రేష్ఠమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములను వాడినచో, మీరు తప్పక గుణముకలిగి మీరు కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించుకొన గలరు.

ఔషధాలయపు అధ్యక్షులు:
డాక్టరు యోగేశ్ చంద్రఘోష్ ఎం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్.సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా)
యివివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనఔషధాలయ-ఢాకా

బ్రాంచీలు, ఏజన్సీలు యిండియాలో అంతటనూ, విదేశాలలోను కలవు

ఆంధ్ర, దక్షిణమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—
శ్రీ నివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్సు
రేపల్లె (గుంటూరు జిల్లా)

చరిత్ర తారక నామములు



ఈదళము ఇండియాసేనలందు పురాతనమైనది. మొట్టమొదట 1800 వ సం వత్సరమున ఏర్పరుప బడినది.
ఇండియన్ సైన్యమునందు ప్రపథమమున విక్టోరియా క్రాస్ బహుమతి పడసిన ఘనులదళ్కినది పటాలమునకే 1857లో పర్షియన్ యుద్ధమున కాప్టెన్ పుల్ గారికి ఈబహుమతి ఈయబడినది.
ఈ పటాలము సైనికులు ప్రపంచమందనేక ప్రదేశములలో పోరాడిరి. మెసపొటామియా, పాలెస్టైన్, ఫ్రాన్స్ దేశములందు గత ప్రపంచ యుద్ధమున పోరాడిరి. ఈ యుద్ధమున ఈ పటాలపు సిబ్బందులు కొన్ని సుధ్య ప్రాగ్రంగమున నాల్గుచ ఇండియన్ డివిషన్‌నను, మిగతా సిబ్బందులు ఇరాక్, ఇరాన్, మలయా యందును పాల్గొనినవి.
సిడి బరానీలో, సిరియాలో, ఎరిట్రియాలో ఈ పటాలపు సైనికులొనర్చిన సాహస కార్యములవలన ఈ పటాలమునకు గౌరవము హెచ్చినది. ఎరిట్రియాలోని అఖ్వా కాల్ నందు సుబేదార్ రిచ్‌పాల్ సింగ్ చనిపోయినాడు. అతడు చనిపోయిన పిదప అతనికి విక్టోరియా క్రాస్ బహుమతి నొసగి గౌరవించిరి. ఈ యుద్ధమున మరియు ఈ పటాలము నందు నలుగురికి డి. యస్. ఓ, ఒకరికి ఓ. బి. యి, ఒకరికి యమ్. బి. యి, ఏడుగురికి యం. సి. పదహారుగురికి ఐ. ఓ. యం, ఇరువది మందికి ఐ. డి. యస్. యం. బిరుదు లొసగ బడినవి.

ఈ క్రింది ప్రదేశములందు యుద్ధ గౌరవము లొందినది.

మైసూరు	సెంట్రల్ ఇండియా	ఆబర్స్	మైబా
శ్రీరంగపట్టణము	అబిసినియా	ఫెస్టుబర్ట్ 1915	కుటిఎల్ అమారా 1915-17
బోర్‌బన్	కాందహార్ 1880	ప్లాండర్స్ 1914-15	సెటిసిఫాన్
కర్కి	చిత్రాల్	ఈజిప్టు 1915	డిఫెన్స్ ఆఫ్ కుట్
జెనిబూఆలి	ఆఫ్ఘనిస్థాన్ 1879-80	గాజా	టైగ్రిస్ 1916
మియాని	బర్మా 1885-87	నబి సామ్‌విల్	బాగ్దాద్
హైదరాబాదు	బ్రిటిష్ ఈస్టఆఫ్రికా	జెరు సలేమ్	మెసుపోటెమియా 1914-18
ఆలివాల్	చీనా 1900	టెల్ అసూర్	పర్షియా 1918
ముల్తాన్	ఆఫ్ఘనిస్థాన్ 1900	మెజిడో	పూర్వ ఆఫ్రికా 1914
పంజాబ్	జి మెంజ 1914	పారస్	
రిమయర్	సూవా మాపిలి	పాలస్తీన్ 1917-18	
బుషయర్		బస్రా	
ఖుష-ఆబ్			
పర్షియా			

"డన్‌లప్" ముందుగా పైనికావపరాలను తీర్చవలసియున్నది. అందువల్ల మీ టైరును పొదుపుగా వాడితీరవలెను. ఎట్లా? చక్రాల బరువులు సంపులు సరిచేయండి: ఒకరు సంపులవల్ల టైరులు రోడ్డుమీద రాయుచు పోతుంటవి. దీని ఫలితంగా టైరుపై పార అమితంగా అరిగిపోతుంది.

DX 249

ఆహారం లేనందున మరణము

కర్నూలులో విషాద సంఘటనము

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, ఆగస్టు 27:— కర్నూలుజిల్లాలో వర్షములు పడనందువలన ఎండలు తీవ్రముగ కాయుచున్నందువలన పంటలు ఎండిపోవుచున్నవి. వ్యవసాయ కూలీలు పనులులేనందుకల్ల పనులకొరకు అహోరముకొరకు నగరాలు చేరుచున్నారు. ఈవిధంగ కర్నూలుచేరుకొనిన ఒక మధ్య వయస్సు హిందువుని నిన్నటిదినం కర్నూలు జిల్లాలోని ధాన్యండిపోవద్ద జనసమ్మర్దంలో మరణించెను. ఇతనికి కడుపిన మూడు దినములనుండి తిండిలేకుండెనని తెలియుచున్నది. హరిజనులు విరాళాలు ప్రోగుచేసి అంత్యక్రియలు జరిపిరి.

ఏలూరులో ఆకలిబాధచే స్పృహతప్పిపడిన అనాథస్త్రీలు

ఏలూరు, ఆగస్టు 24:— 24-8-43 తేదీన ఉదయం పదిగంటలకు ఏలూరులోని ఆరటికాయలసందులో యిద్దరు అనాథ స్త్రీలు తిండిలేక స్పృహతప్పి పడిపోయిరి. మూడుగంటలకు పడమరవీధి యందు జనసంఘమునకు రిపోర్టువచ్చింది. వెంటనే యువజనసంఘసభ్యులు అచ్చటకు వెళ్లి స్త్రీలను బండిమీద తీసుకొని మ్యునిసిపల్ ఆఫీసుకు వెళ్లగా అచ్చటిఅధికారులు స్త్రీలను గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకువెళ్లవలసినదని చెప్పివారు. తరువాత గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకువెళ్లి వారిని పరీక్షచేసి ఆస్పత్రిలో చేర్పుకున్నారు.

మార్కాపురం తాలూకాలో లూటీలు

మార్కాపురం, ఆగస్టు 25:— 19 వ తేది సాయంకాలము సుమారు 8 గంటలకు ఈ తాలూకా దోర్నాల స్టేషనుకు చెందిన కొలుకుల గ్రామంలో మూడు కొట్లయందుగల ధాన్యము బట్టలు లూటీ చేయబడెననియు, నష్టము సుమారు రూ. 4,000 లకు మించియుండుననియు తెలియవచ్చినది. ఈ విషయమున అధికారులు విచారించుచున్నారు.

బీరుసేనపల్లె

ఈ తాలూకా పుల్లలచెర్వు స్టేషనుకు కొండన బీరుసేనపల్లెగ్రామంలో, 21 వ తేదీ రాత్రి సుమారు 60 లేక 70 మంది జనులు వచ్చి ఆ గ్రామమున ఒకే కొట్టుయందుగల సామాగ్రి లూటీచేసిరనియు, నష్టము సుమారు రు. 500/-లవరకు ఉండుననియు తెలియవచ్చినది. ఈ విషయమున పోలీసువారు తగుచర్య గైకొనుచున్నారు.

కొత్తకోట ఫారెస్టు బంగళాకేసు

ముద్దాయిల విడుదల

పెనుకొండ, ఆగస్టు 24:— ఈ తాలూకా, కొత్తకోటగ్రామమునకు సమీపముననున్న, ఫారెస్టు బంగళాను, గడచిన అక్టోబర్ నెల 5 వ తేదీ, తనులచెట్టి వారని (1) వంకటరెడ్డి, (2) బాలిరెడ్డి, (3) గంగిరెడ్డి, (4) మాబూసాబు, మరి 7 మందిపై, పాముదుర్తి పోలీసువారు, సెక్షన్ 436 ఐ. పి. సి. మరియు ఇం॥ ర॥ చ॥ 38 (1) ఎ. క్రిందను కేసు దాఖలుచేసియుండిరి.
పై కేసు మొట్టమొదట అర్డినెన్సు కేసుగా విచారణ సలుపబడి, పైచెప్పబడిన 11 మంది ముద్దాయిలపైనను, సెక్షను 147, 436 ఐ. పి. ల. క్రిందను, మరియు 1942 సం॥ ఆర్డినెన్సులక్షిననుసరించి సెక్షన్ 3 క్రిందను అప్పగు యీడిజిజ్ డి॥ కి॥ గా నుండిన శ్రీ వి. ఆర్. కృష్ణస్వామి అయ్యర్ ఎం. ఎ. గారు స్పెషల్ మేజస్ట్రేటు హోదాలో ఛార్జీలు పెట్టియుండిరి.
ఆటుపిమ్మట, ఫెడరల్ కోర్టు తీర్పునకు వచ్చి, పై కేసును, ఓ. ఆర్. కేసుగా పునర్విచారణకు పైకొనబడినది. ఇట్లు సుమారు 10 నెలలుగా, విచారణలు జరిగి పిమ్మట, నిన్నటిదినం యీ డివిజన్, సబ్ కలెక్టరు శ్రీ వి. యస్. నాయక్ ఐ. సి. యస్. గారు తీర్పు చెప్పగా, ముద్దాయిలపై తేబడిన కేసును, ప్రాసిక్యూషన్ బుజువు చేయలేదనియు, అందు పై ముద్దాయిలు నిర్దోషులని నమ్మి, ముద్దాయిలందరిని, విడుదలచేసిరి.
ముద్దాయిలు యీ పదిమందిలు ఒంగోలువారి సబ్జెక్టులందు రిమాండు నవభవించుచుండిరి.
ప్రాసిక్యూషన్ పక్షమున 17 మంది సాక్షులను, డిఫెన్సు సాక్షిగా యీ తాలూకా తహశీల్దారువారును విచారింపబడిరి.
శ్రీ కె. వి. వెంకటరావు (వి. పి. పి) గారు, ప్రాసిక్యూషన్ పక్షమునను, ముద్దాయిల పక్షమున శ్రీ. వి. రామచంద్రరావు (కడప) శ్రీ శ్రీనివాసరెడ్డిగారు, శ్రీ లక్ష్మీనారాయణశెట్టిగారును వాదించిరి. (స్వ వి.)

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

పోదూకు

ఆగస్టు 23:— ఇచ్చటి ఆస్పత్రి వైద్యశాల వార్షికోత్సవం నిన్నటిదినం డా॥ వి. వెంకటరత్నంగారి అధ్యక్షతను జరిగినది. జిల్లాలోని వైద్యులు పెక్కుమంది ఈ సమావేశమునకు విచ్చియుండిరి. పోయూరు వాస్తవ్యులు డాక్టర్లు నరసింహరాజు, రామరావుగార్లు రాత్రిపూట విందు జరిపిరి.

తాకినాడ

4. ఆగస్టు 24:— ఈ నెల 20, 21, 22 తేదీలలో ఆనందోత్సవము బ్రహ్మోపాసన మందిరములో జరిగెను. ఉదయం ఈశ్వరోపాసన, సాయంకాలం బహిరంగసభలు జరుపబడెను. శ్రీ మోకా మీరయ్యగారు 'దయాగర విజయము' హరికథా కాలక్షేపము చేసిరి. వక్తలకు బ్రహ్మసమాజ కార్యదర్శి శ్రీ పెద్దాడ రామచంద్రరావుగారు వందనము సమర్పించిరి.

విజయనగరం

ఆగస్టు 24:— ఈ నెల 22 వ తేదిని విజయనగరం మ్యునిసిపలు వర్కర్లు యూనియనువారు తమ కనీసపుజీతాలు తెలుపుటకు సబుకలక్టరుగారివద్దకు 200 మంది ఊరేగింపుతో వెళ్లిరి.
తరువాత పొగుర్లో శిలింబర్లు సూర్యారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగి మ్యునిసిపలు వర్కర్లు కష్టాలగూర్చి వారి కష్టములగూర్చి విశాఖపట్నం జిల్లాకలెక్టరుగారికి తెలుపుచు తీర్మానములుచేసిరి.

సూళ్లూరుపేట

ఆగస్టు 25:— ఈ యూరి చికిత్సాలయమునకు వచ్చు రోగులనిమిత్తం, శ్రీ కోళంగి చినసుబ్రహ్మణ్యంశ్రేష్ఠిగారు ఒక వసతి గృహమును 5000 రూపాయలు సెలవుచేసి కట్టించిరి. నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులు రావుసాహెబు శ్రీ పూనూరి గోవిందరెడ్డిగారు ఈదినం ఉదయము ఈ వసతిగృహ పొరంభోత్సవం జరిపిరి.
సుమారు 5000మందికి విందులకు అన్నదానము చేసిరి. సాయంత్రమునుండి శ్రీ గోవిందరెడ్డిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను శ్రీ సుబ్రహ్మణ్యంశ్రేష్ఠిగారు వసతిగృహమును జిల్లాబోర్డువారికి అప్పగించిరి.
ఈ యూరి పౌరుల తరపున శ్రీ వీరకంటకృష్ణయ్యగారు శ్రీ సుబ్రహ్మణ్యంశ్రేష్ఠిగారి ఛాయాపటమును వసతిగృహములో నిర్మించుటకు ఏర్పాటుచేసిరి. జిల్లా సుడికలు ఆఫీసరుగారగు శ్రీ మాధవప్రభు ఐ. సి. యస్. గారు ఈ ఛాయాపటమును బహిరంగపరచిరి.

నరసాపురంలో కిరసనాయిలు కోటా తగ్గింపు

నర్సాపురం, ఆగస్టు 25:— ఈ జనవరినుంచి గ్రామములో కిరసనాయిలు రేషనింగు అమలుపరచి కుటుంబానుబట్టి 4 శేర్లకు మించకుండాను ½ శేరుకి తగ్గకుండాను పంచాయితీబోర్డువారు పరిమితులు చేశారు. కాని ఆనెలలోనే యీ యిష్టపరిమితులకు 20% తగ్గించవలసినదిగా జిల్లా కలక్టరుగారు వర్తకులకు ఆర్డరు యిచ్చారు.
ఈ నెలనుంచి ఇంకా 5% కిరసనాయిలు పరిమితులకు తగ్గించి పోయవలసినదిగా జిల్లా కలక్టరుగారు ఆర్డరు జారీచేసినారు. అందుపై 25% తగ్గించి నూనె పోయుటకు బదులుగా కొన్నివార్డులలో 50% తగ్గించి కిరసనాయిలు పోస్తున్నారు. ఇందువల్ల ప్రజలు కిరసనాయిలు సరిపోక చాల యిబ్బందిపడుచున్నారు.

గుంటూరులో వంటలస్థితి

గుంటూరు, ఆగస్టు 25:— వానలు కురకుండుటచే, పేరుపేద పంటలు గార్తిగా పాడైనవి. ఈ వారము వానరాకపోయిన, పజ్జ, జొన్న, యితర పంటలుకూడ గార్తిగా నశించును. ఇదివరకే చాలమట్టుకు నెడియున్నది.
గుంటూరుప్రజలు బావులలో నీరులేకుండుటచే బాధపడుచున్నారు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 27:— (581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం పెడికపప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	84-0-0	86-4-0
,, బజారుధర ,,		89-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం		స్టాకులేదు
ఎక్సుపెల్లర్	164-0-0	165-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		15-8-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం		190-0-0
పక్కర		
కాన్పూరు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 27:— 1-0 గం.

పవరను 1-కి	(బోరుధర)	51-4-0
పవరను 1-కి	(మిల్లర్ ధర)	51-8-0
పెట్లా బంగారు	(తులం)	71-4-0
గోల్డు మూసా తులము 1-కి		70-12-0
వీసు వెండి తులము 100-కి	(రెడీ)	108-12-0
వెండి తులం 1-కి		1 2 0

లక్షలకొలదీ జనులకు ఉపయోగపడుచున్నది

మెకానిక్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకువెళ్లి వీరికి లభించిన వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" హకీమ్ ఎం. ఏ. రజిక్ కరాచి. "అనేక వ్యాధిగ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ.డి. శర్మ ఫ్యాట్‌ఘర్. "దీనికి సరియైనమందు లోకములో లేకేలేదు." "హకీమ్ ఎ.ఎచ్. ఖాన్ జహంగిర్ బాద్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

గ్యారంటీ:
ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేయుదను, వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసుచేయుచున్నారు.

నేను సివిల్ డాక్టరునుగాను, ఆంగ్లేయవైద్యకుడనుగాను, చెడునడతచే రాత్రులయందు యింద్రియ స్కలనమై మనకు పుంస్త్వముహీన పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ వేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందితిని. గుణము లేకపోయెను. అదృష్టవశాత్తుగ పేపరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను ఆతనికి నా దేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.
7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలుకొరకు నే నీ ప్రకటనచేస్తాను. పుంసత్వమును గోలుపోయి, వేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారికి ఔషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విశేషము అర్థరులతో అడ్వాన్సు పంపవలెను. బాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ
డాక్టర్ బి. యస్. భార్గవ ఎం.ఎస్.ఎస్, కాకాఘాట్, (అస్సాం).
యిట్లా వ్రాశారు:— సంసారసుఖం అనుభవింపలేని వారికి నేను దీనిని శిఫారసు చేయుచున్నాను. ఈ ఔషధాలు మానవ శరీరంమీద విధ్యుచ్ఛక్తివలె ఆద్భుతంగా పనిచేయును. నేను యెన్నో విదేశ ఔషధాలను వాడినాను. కాని ప్రయోజనం లేకపోయింది. నా కసలు ఇండియాలో తయారుచేయబడిన ఔషధాలపై నమ్మకమే లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యావ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 4/-
వివరములకు, Manager,
DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA,
Dist. GURDASPUR, **PUNJAB.**
దరుల్ - షాఫా గాలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

చేనేత స్టాండర్డు గుడ్డల అమ్మకము

చేనేత స్టాండర్డుగుడ్డలు దిగువ జాబితాలో ప్రావిన్షియల్ సొసైటీవారి ఎంపోరియములలోను, వారి బోర్డులవద్దను, వివర్సు కో-ఆపరేటివు సొసైటీలలోను, జిల్లాలలో రిజిస్ట్రారుగారిచే అప్రూవు కాబడిన యితర కో-ఆపరేటివు యిన్‌స్టిట్యూషనులలోను అమ్మబడును.

ఎంపోరియములు: పేర్లు, అడ్రసు:—1. కో-ఆపరేటివు వ్యాండ్‌లూం సేల్సు ఎంపోరియములు, 2/38 పైక్రాఫ్ట్సురోడ్, ట్రిప్లికేన్, మద్రాస్. 2. వాలాజారోడ్, మౌంట్‌రోడ్, మద్రాస్. 3. 372 యెస్‌ప్లనేడ్, మద్రాస్. 4. 440 బెంగుళూరు రోడ్, బెల్లారి. 5. 47/48 బజార్ స్ట్రీట్, బెజవాడ. 6. ఖిలాయిదుకాణాల బజారు, కాలికట్. 7. 319 మెయిన్‌రోడ్, రాజమండ్రి. 8. 16 తెరడికడ్ స్ట్రీట్, రాక్‌పోర్టుగేట్ వద్ద, తెప్పాకులం పోస్టు, తిరుచునాపల్లి. 9. 98 లాంగ్ బజారు, నెల్లూరు. 10. 347 బజార్ స్ట్రీట్, శేలం. 11. ట్రంకురోడు, నెల్లూరు. 12. 16/31 బిగ్‌బజార్ స్ట్రీట్, కోయంబత్తూరు. 13. 1/471 మెయిన్‌రోడ్, తెనాలి. 14. 46 వెస్టుటవర్ స్ట్రీట్, మధురై. 15. బజార్ స్ట్రీట్, సంగారెడ్డి. 16. 1/480 చౌక్ బజారు, కర్నూలు. 17. 44/7 యాస్టుకాల్ స్ట్రీట్, తిరుపతి. 18. కడప్పారు ఎస్. టి. సౌత్ ఆర్కాట్ జిల్లా. 19. 4/139 బెల్లారి రోడ్, అనంతపూర్. 20. విజయనగరం, విశాఖపట్టణంజిల్లా. 21. చిత్తూరు, చిత్తూరుజిల్లా. 22. మంచిరియాలు, వరంగల్ జిల్లా. 23. కడప, కడపజిల్లా. 24. కాకినాడ, గోదావరిజిల్లా. 25. కంబిపేరం, చెంగల్పట్టు. 26. 32 మెయిన్‌రోడ్, ఏలూరు.

అమ్మబడు గుడ్డల రకములు, వాటి ధరలు దిగువ తెలుపబడినవి:
మర్డింగులు "SH":—1 రకం గజము 0-11-9, (2) 0-11-0, (3) 0-10-0, (4) 0-9-0, (5) 0-9-6, (6) 0-8-9, (7) 0-10-0, ధోవతులు "D":—1 రకం గజము 0-11-3, (2) 0-10-9, (3) 0-10-6, (4) 0-11-0, (5) 0-10-3, (6) 0-14-0, (7) 0-10-0. చీరలు "S":—1 రకము 7 గజములు రు. 5-0-6, (2 వ) 5-4-6, (3) 5-15-0, (4) 6-5-0 * రంగు పడుచు పేక. టవల్సు "T":—1 రకము 1-కి 0-12-3, (2) 0-12-0.
ఒకరంగు చీరలకు పైన తెలిపినధరలలో చీరకు అ. 4 బు తక్కువ. వస్త్రములు మీకు దొరకకపోయినచో, సమీపమున నున్న డిపోకాయమునకు వ్రాసి తెప్పించుకొనుడు.

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు)వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవమందుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్స కనిపెట్టి, చేనకువేలకొలదులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (తణుకు, తూ॥గో॥)

రోజంతా హాయిగా వుండటానికి

మేల్కొనండి.....తొట్టిలో కూర్చుని ఆ పంపు నీటి తుంపరలలో స్నానంచేస్తూ కూని రాగాలు తీయండి. ప్రొద్దున్నే లేచి చేయాలనిపించి ఇదేగా?
అపుడు
బోస్ఫాటీ - రోజ్
సబ్బు వాడండి
చల్లనిదాని నురుగు కలిగించి ఉత్సాహము కలుగజేయును. మనోహరమైనదాని సువాసన హాయిదనము కలిగించును.

బొంబాయి సోప్ ఫ్యాక్టరీ
స్థాపితం 1904
ఏజంటు: డా॥ రా॥ పి. మోహన్,
48 సుందరం పిళ్ళ, జి. టి. మద్రాసు.

ఏజెంట్లు కావలెను

మద్రాసు ప్రెసిడెన్సీ, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలో, ధారాళమైన మరకులపై ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపింపబడినది) పెద్ద మ్యూచుయల్ భీమాకంపెనీ తరపున ప్రాతినిధ్యము గాని పనిచేయుటకు ఏజెంట్లు కావలెను.
వివరములకు:
ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, ఏజంటులు:
బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్, శేలం.

మేము తయారుచేయునవి—

- డక్ బ్యాక్ వాటర్‌ప్రూఫులు
  (రబ్బరుతోను, రబ్బరు తేలికుండాను తయారుచేయబడినవి)
- ఆస్పత్రి పరికరములు
  రబ్బరుగుడ్డ (ఆస్పత్రి పక్కగుడ్డలు), ఖరీదుగడ్డ సంచులు, వేడినీళ్ల సంచులు, గాలి తలగడలు, గాలి రింగులు, గాలి కుషన్లు, సర్జికల్ చేతిరుమాలు వగైరాలు.

ప్రయాణ వస్తువులు
హోల్డాలు, కిట్-సంచులు.
ఆహారాలు పెట్టుకునే సంచులు వగైరాలు.

Bengal Waterproof Works (1940) Ltd.
బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు
(1940) లిమిటెడ్.

ఫ్యాక్టరీ, హెడ్డాఫీసు:-పనిహాటి, 24-పరగణాలు (బెంగాల్.)
కలకత్తా షోరూములు:-12, చౌరంఘీ, 86 కాలేజీవీధి,
బొంబాయి బ్రాంచీ:-377, హారన్‌బీ రోడ్డు (ఫోర్టు) బొంబాయి,

మరణించినవారితో మాట్లాడుట
మృతిచెందిన మీ బంధుమిత్రులతో మాట్లాడవచ్చును. వారి పనోముతో మీకోరికలను నెరవేర్చుకొనండి. వివరాలు ఉచితం. జాబులు ఇంగ్లీషులో ALL INDIA SPIRITS BUREAU, P.B. 233, LAHORE. 1(2-111)

RANIPEN
RANIPEN
KAPUR'S SALES ORGANISATION

"హెచ్.ఎం.వి" రికార్డులలో

శ్రీ రాజరాజేశ్వరి
సుమతి
గీతాలు

"హిస్ మాస్టర్స్ వాయ్స్"

దీర్ఘకాలము ఉపయోగింపదగిన
"హెచ్. ఎం. వి." హైఫిడెలిటి సూదులు
● ఒక సూదితో పెక్కు రికార్డులను పాడించనగును.
10 సూదులు గల పాకెట్ 1-కి వెల రూ. 2/4/-

అశోక్ కుమార్ - అండ్ - ముంతాజ్ శాంతి నటించిన

కిస్మత్

7-వ వారము

★ స్టార్ ★

ఇండియాలో అంతటను అందరి హృదయములను చూరగొన్న ఫిలిము దీనికంటె మరియొకటి లేదు.

నేడు 2 ఆటలు: సాయంత్రం గం 6-30, 9-30 లకు
శని, ఆదివారాలలో మధ్యాహ్నం గం. 3-15 లకు యెక్స్ట్రా మ్యాటినీ.

మరియు

హైదరాబాదు (డక్కన్)	...	...	22-వ వారం
తిరుచినాపల్లి	...	...	5-వ వారం
బెంగుళూరు	...	...	2-వ వారం

— దివ్యమైన ద్వితీయ వారం —

వెల్లింగ్టన్‌లో

28-8-43 శనివారం నుంచి

పి. కన్నాంబ, సి. ఎస్. ఆర్. ఆంజనేయులు

నటించిన

సుమతి

(తెలుగు)

శుక్ర, శని, ఆదివారాలలో 3 ఆటలు:
మధ్యాహ్నం గం. 3, 6-30, 9-45 లకు.

యితర రోజులలో 2 ఆటలు:
సాయంత్రం గం. 6-30, 9-45 లకు.

మదరాసులో "టాంకుయుద్ధం"

యుద్ధకార్యాల ప్రదర్శనం

మదరాసు, ఆగస్టు 27:— యుద్ధకార్యాలయ ప్రదర్శనం చేయు సాయంకాలము గవర్నరుగారు ప్రారంభించెదరు. నిన్న సాయంకాలం పత్రికా ప్రతినిధులకు ముందుగ యీ ప్రదర్శనం చూపబడెను. ప్రస్తుతయుద్ధంలో ఉపయోగించే వివిధశాల మారణయంత్రాలు యీ ప్రదర్శనమునందు చూపబడినవి. టాంకులు, హావిజరుఫిరంగులు, త్రైరగములు, టామీగన్సు, విమానవిధ్వంసక ఫిరంగులు, బారేజిబెలూనులు, నౌకలలోని ఫిరంగులు, బార్పెడోలు, సబుమెరైన్ప్రతిమలు, ప్లైహీం బాంబర్లు, హరికేనుఫైటరులు అన్నీ ప్రదర్శింపబడినవి. ఇవిగాక యుద్ధకార్యశుల శిక్షణతరగతులు, వారు తయారు చేయు యంత్రపనిముట్లు ఒకమూలను, పంటల అభివృద్ధికి జరుగుచున్న పని యింకొకమూలను చూపబడెను.

పబ్లిసిటీ ఆఫీసరు పి. ఎల్. భాండారి గారు అతిథులకు స్వాగతమిచ్చి, ప్రదర్శనగూర్చి క్లుప్తంగా ఉపన్యసించిరి. ఈ ప్రదర్శనం ఆరునెలలక్రింద సృష్టింపబడి ఇది రకరకు నాల్గుచోట్ల జరిపి 5 వది మదరాసులో జరుగుచున్నదనిరి. దీనికి పిలయినంతతక్కువ ఖర్చు పెట్టుచున్నామనిరి. ప్రజలకు యుద్ధగూర్చి ప్రబోధం కలుగజేయుటే ఈప్రదర్శనంయొక్క ముఖ్యోద్దేశమనియు, తత్ఫలితముగా యుద్ధానికి సైనికులు ఎక్కువగ చేరుటకు ఇది పనికిరాదని, యుద్ధపరిస్థితులలో సైనికత్యాగం లెక్కకలుగ లేయనిదిగా పొందినవారు మున్ముందు దేశానికి బాగా ఉపయోగపడగలరనియు తెలిపిరి.

లెఫ్. కమాండరు ఆర్. పాపానీ, మేజరు పోర్టుగారు ప్రతినిధులను టాంకుయుద్ధం జరుగుచున్న మైదానమునకు తీసుకపోయి అంతయు బోధపరచి చెప్పిరి. అమెరికను గ్రాంటుటాంకులు (31 టన్నులు) ఎక్కువగ యీ యుద్ధమున పాల్గొన్నవి. నేపరులు మైనరులు ముందు నడవనిపోయి "శత్రువు" నాటిన మందుగనులను తొలగించిన పిమ్మట, నేల ఫిరంగులు (హావిట్జరు ఫీల్డుగన్సు) గుండ్లు పేల్చు అవి దూరాన పొంచియుండు శత్రువులపై ప్రేలి, వారు పారిపోవుచుండ టాంకులు నెంబడించినవి. తోరున గుండ్లు ప్రేలుచుండి, నేలనున్న మందుగనులు ప్రేలి పొగక్రమ్మివేయుచుండె నెవులు బ్రద్దలగునట్లు ధ్వని చేయుచు టాంకులు మదగజంబులవలె ముందుకు పోయి, పొగలో కలిసిపోవుచుండును. "యుద్ధరంగం" మట్టు 25 పౌనుల గుండ్లు ప్రేల్చుగల ఫిరంగు లమర్చబడెను. అవి తరుచు ప్రేలుచుండెను.

"యుద్ధం"చాలించిన వెనుక పత్రికాప్రతినిధులను నలుగురుచేసి నొక టాంకులోనెక్కించి నడిపించి చూపిరి.

నౌకాదళశాఖయందు "బెంగాలు" అనురాయలు ఇండియను నేవిలోకి పెద్దజపాను యుద్ధనౌకను ముంచిన విధం తెలుపబడెను. పిస్టాలుతరు నౌకయొక్క డెక్కు మాటికి నేలను కట్టి దానిపై ఎన్ని విమాన విధ్వంసక ఫిరంగులు, యితర ఫిరంగు లుండునో అన్నియు అమర్చబడెను.

విమానాలయందు టి. ఫురుటామీయను ఫైటరు విమానం వివిధ యుద్ధరంగాలలో పాల్గొని సేవ్గాంచినది ప్రదర్శింపబడెను. నావికులు, నావికులు, వైమానికులు, డాక్టరులు, భోజనశాలలు గూడ చూడవచ్చును.

ఈ ప్రదర్శనము నిర్వహించుటకు 12 గురు ఆఫీసరులు సుమారు 300 మంది సైనికులు నావికులు వైమానికులు నియమింపబడియున్నారు. ఎక్కడో ఎట్లో జరుగుచున్న యుద్ధం గూర్చి బాగుగ తెలిసికొనుటకు, పత్రికలలో అనుదినం పడువార్తలను బాగుగ అర్థం చేసికొనుటకు యీప్రదర్శనం ఎంతయు తోడ్పడగలదు. ప్రతిదినం ఉదయం 8-11 మధ్య విద్యార్థులకు, విద్యార్థినులకును, సాయంకాలం 4 నుండి 8 వరకు ప్రజలందరికి చూపబడును. ప్రవేశం రుసుములేదు.

యుద్ధవాహనముల ఊరేగింపు

యుద్ధకార్యాల ప్రదర్శనంలో పాల్గొంటున్న వివిధసైనిక నావిక వైమానికదళములవారితో టాంకులు, ఆయుధ మోటారులు నేడుదయం మదరాసులో ఊరేగింపబడెను. అన్నిచేరి ఒకమైలు పొడవుగనున్నవారి పొడుగున వేలకొలది జనులు చూచిరి. ఈ ఊరేగింపు టుసీషియను జే ఊరేగింపును మించియున్నది.

ఇందులాలు యాజ్ఞికుగారి రాజీనామా

అఖిలభారత కిసానసభ ఉపాధ్యక్షులు, ఇందులాలు యాజ్ఞికుగారు సభలో కమ్యూనిస్టువారి ప్రాబల్యం అధికమగుచున్నందులకు తమ ఉపాధ్యక్ష పదవికిని కిసానుసభలో ప్రాథమిక సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చియుండిరి. ఈరాజీనామాను ఉపసంహరించుకొనవలయునని కిసానుసభ కార్యవర్గంవారు యిజీలు జరిగిన సమావేశంలో వీరిని కోరుచు ఒక తీర్మానము గావించిరిగాని యాజ్ఞికుగారు తన రాజీనామాను ఉపసంహరించుకొనకూడదని నిశ్చయించుకొన్నట్లు తెలియుచున్నది.

ఈ వారపు చిత్రాలు

తెలుగు:

వెల్లింగ్టన్—"సుమతి"

అరవం:

పారగన్—"అదేరా మనిషి"
ప్రభాత్—"శివకవి"
సాగర్ క్రౌన్ } "మంగమ్మ శపథం"
గెయిటీ—"సభాపతి"
సరస్వతి—"కన్నగి"
కినూ సెంట్రల్—"వనమోహిని"
పన్—"దేవకన్య"

హిందీ:

బ్రాడ్వే—"జంగిల్ ప్రిన్సెస్"
స్టార్—"కిస్ మెట్"
పెలెస్టు—"భక్త సూర్దాస్"

ఆంగ్లేషు:

న్యూ ఎల్‌ఫిన్‌స్టన్—"The Corsican Brothers"
మినర్వా—"Penny Seranade"
రాక్సీ—"Damaged Lives"
న్యూగ్లోబ్—"Who Done It?"
వెస్టుఎండ్ – "All Through The Night"
కాసినో—"Thunder Birds"

అండమాను దండయాత్ర

(1-వ పేజి తరువాయి)

విమానములో మూడుదినముల వారికి గట్టి శిక్షణ ఇచ్చుచున్నారు. ఈ మూడింటిని ఒకేవ్యూహంగా నడిపించే సమర్థులగు సేనానులను కౌనలసినంతమందిని యుద్ధరంగమునకు తెప్పించుకొనుటగూడ అవసరము కావచ్చును.

మధ్యధరాసముద్రమునుండి నాతాదళములు

బంగాళాసముద్రములో దండయాత్రలకు ఉపయోగించవలసిన నాతాదళము మధ్యధరా సముద్రమునుండి రాగలదని యనుకొనుచున్నారు. మాంటుబాటన్ గారి నిమిత్తమకమునుగురించిన వార్త సైన్యాధ్యక్షులకు శ్రవణానందము కలిగించినది. కొన్ని నెలలుగా ఇంతమంచివార్త తమ చెవుల సోకలేదని వారు చెప్పిరి.

ప్రాతయుద్ధవేద్ధాలను మార్చుకొందురు

న్యూస్‌క్రానికల్ అను బ్రిటిషుపత్రిక విలేఖరికూడ అండమాను నిశ్శబ్దరుదీవుల మత్రసేనల మొట్టమొదటి లక్ష్యములైయుండు పని ప్రారంభించుచున్నాడు. ఇండియా సింహళములలో మాంటుబాటన్ గారు సన్నాహములు పూర్తిచేయుటకు కొంతకాలము పట్టగలదు అనుచున్నాడు. "బెంగాలు అస్సాములమీదుగా భూమార్గముగా బర్మాలో జొరబడు యుద్ధతంత్రము విఫలమగుటవల్ల అది పనికిరాదని త్రోసివేయబడినది. ఈ మార్గము కొండలమయము. మాటిమాటికి వర్షములు కురియుచుండును. సస్యములు వచ్చుట కష్టము. కనుక సముద్రము మీదుగానే బర్మా పైదండెత్తవలెనని నిశ్చయమైనది. నావలమీదుగా సేనను పంపి శత్రుబలము లెక్కువగానున్న స్థలములలో దింపి సమర్థముగా పోరుసాగించుటలో మాంటుబాటన్‌గారికి ప్రత్యేక నైపుణ్యి కలదు. పీరినియామకమున కిదేకారణము" అని ఈ విలేఖరి తెలియజేసెను.

జపానుతో యుద్ధం త్వరగా ముగించు సంకల్పము

వీలైనంత శీఘ్రముగా జపానుతో యుద్ధం పెట్టు సంకల్పముతో మాంటుబాటన్ గారు పనులు కొనసాగింపుకు. వారు జపాను ఆక్రమిత ప్రదేశములను జయించుచు పోవునపుడు వారి కేంద్రస్థానము ఇండియా నుండి తాయిలాండుకు సింగపూరుకు సింగపూరునుండి సైనాలోని పాంఘుకు మారవచ్చును, అని మాంటుబాటన్ గారి సన్నిహితులద్వారా యెరుగ వచ్చుచున్నది.

బర్మాలో జపానుబలము

బర్మాలో జపానువారికి 10 డివిజనుల సేనలకలదు. అనగా సుమారు రెండులక్షల సేన. బర్మా-సైనాలోకు బ్రిటిషుకళము కాకుండ నిరోధించుటకుగాను ఈ సేనలో అత్యధికభాగమును అక్కడ ఉంచిరి.

న్యూయార్కు, ఆగస్టు 27:— మాంటుబాటన్ గారు అమెరికా సంయుక్త రాష్ట్రముల నుండి సైనాకు పోవుచున్నారు.

బర్మాలో యుద్ధము త్వరలో ముగియునని మిత్ర సైనికాధికారు లెంచుటలేదు. ఒక ఏడాదిపాటు కొనసాగినను కొనసాగవచ్చును.

సైనాసేనలు నిర్వహించవలసిన పాత్రను గురించి సైనా సైనికాధికారులతో చర్చింతురు.

మహత్తర పౌరాణిక చిత్రరాజము

దశరా విడుదల

డైరెక్షన్:—జి. బలరామయ్య.

DISTRIBUTORS:

For Andhra & Ceded:	Mysore State:	Nizam's State:	Madras City:
POORNA PICTURES, Gandhinagar, BEZWADA.	CHAMRIA TALKIES DISTRIBUTORS, BEZWADA.	DECCAN FILM DISTRIBUTORS, HYDERABAD.	BHARATHI FILMS, MADRAS.

ఆయుర్వేద వైద్యులకు



మంచి సదుపాయములు

22 సం॥ అనుభవము. అందుచే మా ఔషధములు అత్యద్భుతముగా పనిచేయుచున్నవి. వైద్యులకు, పెద్ద ఆర్డర్లు యిచ్చువారికి మంచి కమీషన్ యివ్వబడును.

సిందూరములు, లేహ్యములు, భస్మములు, అసవారిష్టములు దొరకును.

చరకాశ్రమము కంటూరు

(అల్లూరిజిల్లా కృష్ణ) రాయలసీమ & నెల్లూరుజిల్లాలకు సోల్ ఏజంట్లు:

నేషనల్ మెడికల్ హాల్, కర్నూలు.

గొంతునొప్పి

కంఠము పిసుపుచున్నట్లు మిక్కిలి బాధగా నుండును. ఊపిరితీసిన యెడల మోసము కలుగును. దగ్గు, జలుబును నాశనము చేయుచున్నది. భయంకరమగు శ్వాసకోశ రోగమును పుట్టించుచున్నది. ఈ దగ్గును, కొంచెము లిట్ల్స్ ఓరియంటల్ పొముతో గొంతుకను రుద్ది, ఫ్లానల్ గుడ్డ చుట్టుటవలన పోగొట్టుకొనవచ్చును. నీవు, ఎరుగొమ్ములమీద మర్దన చేసిన యెడల నుంటకొప్పి పోగొట్టి, ఉచ్ఛ్వాస నిశ్వాసములను సులభముచేయును. కావున ఎల్లప్పుడును ఈ అద్భుతమైనబొమ్మగుడును నీ యింటియందు ఉంచుకొనుము. No. 2

లిటిల్స్
ఓరియంటల్ బాం

సిమెంటు

అమ్మకపు పన్ను కాకుండ స్టాకిస్టుల గోడౌనువద్ద, సిమెంటు ప్రస్తుతపు చిల్లరధరలు

స్థలము.		1 మూట ధర రు.అ.పై.
1. మద్రాసుసిటీ	...	3 2 9
2. విశాఖపట్టణం	...	3 2 0
3. కాకినాడ	...	3 2 0
4. వెల్లూరు	...	3 7 0
5. చిత్తూరు	...	3 4 0
6. ఆర్కాటు (రాణిపేట ఆర్. ఎస్.)		3 4 0
7. తిరుపతి	...	3 5 0
8. విల్లుపురం	...	3 2 0
9. తిండివనం	...	3 2 0
10. నిడదవోలు	...	3 2 0

సిమెంటు మార్కెటింగు కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్,
నెం. 199, మౌంటురోడ్డు మద్రాసువారిచే ప్రకటింపబడినది.

Truthful READY MADE CLOTHES

రెడీమేడ్ దుస్తులకు ప్రసిద్ధిపడ్డది మా కంపెనీ

ఏల?

నైపుణ్యతకు, నాణ్యతకు సాటిలేనివి మా దుస్తులు.

ట్రూతఫుల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, మధుర.

సమర్థతతో ఎక్కువకాలము పనిచేయుటకు

Exide

Local Agents:—
THE GENERAL ELECTRIC Co. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad.

(656)
స్టార్టు చేయుటకు & లైటుకు

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.